ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.


ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 141 | పేజీలు: 6 | వెల: రూ.3/- | ఆదివారం 30 ఆగస్టు 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి






**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు29 (ప్రభాత ఉదయం)**

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓ లు, ఎ.ఈ.ఆర్.ఓ. లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో నోటీసుల జారీ, పరిష్కార చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలని, ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని, సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. నోటీసుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని, నోటీసులు అందజేసిన రోజు నుండి 7 రోజుల గడువు పూర్తయిన అనంతరం విచారణ నిర్వహించాలని సూచించారు. అనామలీస్/నో మ్యాపింగ్ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటులో ఉంచాలని, సంబంధిత వ్యక్తులు క్లెయిమ్స్, అభ్యంతరాల సందర్భంగా సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రస్తుత స్థితిని రోజువారీ ప్రాతిపదికన నోటీస్ బోర్డుపై నవీకరించాలని, ప్రక్రియలో పారదర్శకత,జవాబుదారీతనం పాటిస్తూ, నిర్దేశిత గడువులో పనులను పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిష్కార ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ కొరకు నియమించిన ఎ.ఈ.ఆర్.ఓ. లకు అవసరమైన శిక్షణ అందించాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి మాట్లాడుతూ... ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా కొత్తగా విధుల్లో చేరిన సిబ్బందికి సోమవారం వరకు అవసరమైన శిక్షణ అందించి, శిక్షణ అనంతరం బుధవారం నుంచి క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించేలా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఫార్మ్‌లకు సంబంధించిన ప్రక్రియను సక్రమంగా పూర్తి చేయడంతోపాటు, మండల స్థాయి వరకు పనులను సమన్వయంతో పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏఈఆర్ఓ కార్యాలయాల పరిధిలో క్లస్టర్ స్థాయిలో సిబ్బందికి బాధ్యతలు కేటాయించి, అవసరమైన ప్రాంతాల్లో అదనపు బృందాలను ఏర్పాటు చేసి కార్యాలయం నుంచి పనులను పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే, పోలింగ్ స్టేషన్ల పరిధిలోని ప్రాంతాల్లో అవసరమైన సమన్వయం, బాధ్యతల కేటాయింపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి, ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ల తొలగింపుపై సీఈసీకి సీఎం రేవంత్ రెడ్డి లేఖ

**గడువు 4 వారాలు పొడిగించాలని విజ్ఞప్తి**

**తెలంగాణలో 92.86 లక్షల ఓట్లు పోయాయన్న రేవంత్ రెడ్డి**

**అర్హులైన వారు ఓటు కోల్పోకుండా సమగ్ర పరిశీలన జరపాలని విన్నపం**

**ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు భద్రతను కల్పించాలన్న సీఎం**

**హైదరాబాద్, ఆగస్టు 29 (ప్రభాత ఉదయం)**

తెలంగాణలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై కేంద్ర ఎన్నికల కమిషనర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా ఏకంగా 92.86 లక్షల ఓట్ల తొలగింపుకు సంబంధించిన నోటీసులు, పరిశీలనలు వెలువడటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన పౌరులెవరూ ఓటు హక్కు కోల్పోకుండా చూసేందుకు సమగ్ర పరిశీలన అత్యవసరమని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం నిర్ణయించిన గడువులోగా నోటీసులకు స్పందించడం, అభ్యంతరాలు నమోదు చేయడం, అవసరమైన ఆధార పత్రాలను సమర్పించడం సాధారణ పౌరులకు సవాలుగా మారిందని సీఎం పేర్కొన్నారు. ముఖ్యంగా ఉపాధి కోసం తాత్కాలికంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వలస కూలీలు, రోజువారీ కూలీలు తమ ఓటు హక్కును నిరూపించుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో ఓటర్ల నుంచి క్లెయిమ్‌లు, అభ్యంతరాలు ..మిగతా 2లో

## ఎమ్మెల్సీ మిర్జా రహ్మత్ బేగ్‌కు బిగ్ షాక్

### పార్టీ నుంచి బహిష్కరణ

**రాజేంద్రనగర్,ఆగస్టు29(ప్రభాత ఉదయం)**



ఎంఐఎం ఎమ్మెల్సీ మిర్జా రహ్మత్ బేగ్‌పై పార్టీ అధిష్ఠానం సంచలన చర్యలు తీసుకుంది. ఆయనను పార్టీ నుంచి బహిష్కరించడంతో పాటు ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేయాలని ఆదేశించింది. తన రాజీనామా లేఖను మండలి చైర్మన్‌కు పంపాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎంఐఎం సంయుక్త కార్యదర్శి ఎస్.ఏ.హుస్సేన్ అన్వర్ ఒక ప్రకటన విడుదల చేశారు. సౌదీ నుంచి అత్యవసరంగా హైదరాబాద్‌కు రప్పించినట్లు సమాచారం. అయితే బహిష్కరణకు అసలు కారణాన్ని పార్టీ వెల్లడించలేదు. మీర్జా రహమత్ బేగ్ ఓ మైనర్ బాలికపై అసభ్యంగా ప్రవర్తించారనే ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో రహ్మత్ బేగ్‌పై పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. ఈ ఘటనపై పరిణామాలను పరిశీలించిన అనంతరం పార్టీ క్రమశిక్షణ చర్యలకు దిగినట్లు సమాచారం. ఇక పార్టీ ఆదేశాలపై మిర్జా రహ్మత్ బేగ్ స్పందించారు. తాను ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయబోనని స్పష్టం చేశారు. పార్టీ నుంచి బహిష్కరించినప్పటికీ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పినట్లు సమాచారం. మరోవైపు పార్టీ అధిష్టానం మాత్రం పదవికి రాజీనామా చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దీంతో రహ్మత్ బేగ్ వ్యవహారం ఎంఐఎంలో మరింత చర్చనీయాంశంగా మారింది. పార్టీ నిర్ణయం, ఎమ్మెల్సీగా రహ్మత్ బేగ్ తీసుకోబోయే తదుపరి అడుగుపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## యశోదలో ఘనంగా 'కిడ్నీ సదస్సు-2026'

**400 మందికి కొత్త జీవితాన్ని అందించిన యశోద హాస్పిటల్ కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి.**

**శేరిలింగంపల్లి: ఆగస్టు 29, (ప్రభాత ఉదయం)**

వైద్యరంగంలో ఎంతటి పురోగతి సాధించినా, ప్రాణాపాయంలో ఉన్నవారికి పునర్జన్మనిచ్చేది వైద్యుల శ్రద్ధ, దాతల త్యాగనిరతేనని మరోసారి నిరూపితమైంది. నగరంలోని హైటెక్ సిటీ యశోద వైద్యశాల ప్రాంగణంలో శనివారం 'కిడ్నీ సదస్సు--2026' అత్యంత వేడుకగా జరిగింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి జ్యోతి వెలిగించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యశోద వైద్యశాల ఇప్పటివరకు 400కు పైగా విజయవంతమైన మూత్రపిండాల మార్పిడి శస్త్రచికిత్సలను పూర్తి చేసి, వందలాది కుటుంబాలలో వెలుగులు నింపిన అరుదైన ఘనతను వేడుకగా పంచుకున్నారు.

**అవయవ దానం మహత్కార్యం: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ తీవ్రమైన మూత్రపిండ వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆధునిక వైద్య పద్ధతులు కొత్త జీవితాన్ని, ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందిస్తున్నాయని కొనియాడారు. ఒక వ్యక్తి చేసే అవయవ దానం మరొకరికి ప్రాణదానంతో సమానం. సమాజంలో అవయవ దానంపై ఉన్న మూఢనమ్మకాలను అపోహలను తొలగించి ప్రజల్లో విస్తృత అవగాహన తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. రక్త వర్గం కలవకపోయినా విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించడం, అలాగే వయోవృద్ధులకు సైతం సురక్షితంగా మూత్రపిండాల మార్పిడి పూర్తి చేయడం యశోద నిపుణుల అసమాన ప్రతిభకు నిదర్శనమని అభినందించారు.


యశోద హాస్పిటల్ జ్యోతి ప్రజ్వలన చేసి కిడ్నీ సదస్సు ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, సినీ నిర్మత అల్లు అరవింద్..

యశోద వైద్యశాలల నిర్వహణ దర్శకులు డాక్టర్ జి. సురేందర్ రావు మాట్లాడుతూ అత్యాధునిక పరిజ్ఞానం, అనుభవజ్ఞులైన నిపుణుల సమన్వయం మరియు ప్రతి రోగికి అందించే సమగ్ర సంరక్షణే తమ ఈ 400 పైన విజయవంతమైన శస్త్రచికిత్సల వెనుక ఉన్న మూలబలమని తెలిపారు. మూత్రపిండ సంరక్షణ విభాగాధిపతి డాక్టర్ రాజశేఖర చక్రవర్తి మాట్లాడుతూ మూత్రపిండాల మార్పిడి అనేది కేవలం ఒక శస్త్రచికిత్స మాత్రమే కాదని అదొక సుదీర్ఘమైన బాధ్యత అని స్పష్టం చేశారు. చికిత్స తర్వాత క్రమం తప్పకుండా ఔషధాలు వాడటం, నిరంతర పర్యవేక్షణ మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. యశోద వైద్యశాలల అధ్యక్షులు జి. రవీందర్ రావు, నిర్వహణ దర్శకులు డాక్టర్ జి. సురేందర్ రావుల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో నీతి ఆయోగ్ సభ్యులు డాక్టర్ ఆర్. బాలసుబ్రహ్మణ్యం, ప్రముఖ చలనచిత్ర నిర్మాత అల్లు అరవింద్ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా విచ్చేసిన పలువురు ప్రసిద్ధ శస్త్రచికిత్స నిపుణులు మూత్రపిండ వ్యాధుల నూతన చికిత్సా విధానాలపై తమ అనుభవాలను, పరిశోధనలను పంచుకున్నారు.

## తుమ్మిడిహట్టి బ్యారేజీ: మహారాష్ట్ర అంగీకారమే లక్ష్యమన్న మంత్రి ఉత్తమ్

**ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పునరుద్ధరణపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి**

**తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర అనుమతే లక్ష్యం**

**భారీ లిఫ్టులు లేకుండా గ్రావిటీ ద్వారా 80 టీఎంసీల తరలింపునకు ప్లాన్**

**సెప్టెంబర్ 1న కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో ఇరు రాష్ట్రాల చర్చలు**

**ఖైరతాబాద్, ఆగస్టు 29(ప్రభాత ఉదయం)**

ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పునరుద్ధరణ దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ప్రాణహిత



నదిపై తుమ్మిడిహట్టి వద్ద నిర్దేశిత ఎత్తుతో బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వ అంగీకారం పొందడమే తమ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుపై సెప్టెంబర్ 1న కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్రాష్ట్ర చర్చల నేపథ్యంలో, ఆయన సచివాలయంలో ఉన్నత స్థాయి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీని నిర్మిస్తే, ఎలాంటి భారీ లిఫ్టుల అవసరం లేకుండానే సుమారు 80 టీఎంసీల ప్రాణహిత జలాలను గ్రావిటీ ద్వారా సహజ సిద్ధంగా సుందిళ్ల బ్యారేజీకి తరలించవచ్చని మంత్రి వివరించారు. ఈ సమావేశంలో అధికారులు ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక, చట్టపరమైన అంశాలపై సమగ్రంగా చర్చించారు. బ్యారేజీ ..మిగతా 2లో







## ఘనంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖైరతాబాద్ బ్రాంచ్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు

**గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో కేక్ కట్ చేసిన బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండి రజనీష్ కర్ణాటక్**

**ఖైరతాబాద్, ఆగస్టు 29(ప్రభాత ఉదయం)**

బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖైరతాబాద్ బ్రాంచ్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఖైరతాబాద్ బ్రాంచ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ రజనీష్ కర్ణాటక్ కేక్ కట్ చేశారు. శనివారం బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖైరతాబాద్ బ్రాంచ్ ఏర్పాటు కార్యక్రమంలో ఆయన పాల్గొని అధికారులు సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ మనోజ్ శ్రీ వాత్సవ, జోనల్ మేనేజర్ ముఖేష్ కుమార్,అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రోజా రమణి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి భట్టి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌లకు రాఖీ కట్టిన మహిళ కమిషన్ సభ్యురాలు సదాలక్ష్మి


డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు రాఖీ కడుతున్న మహిళ కమిషన్ సభ్యురాలు సదాలక్ష్మి

**హైదరాబాద్, ఆగస్టు 29 (ప్రభాత ఉదయం)**

రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమారి అబ్బేసి సదాలక్ష్మి రాష్ట్ర డిప్యూటీ సీఎం, మంత్రి భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల కు రాఖీ కట్టి మిఠాయి తినిపించారు. ఈ సందర్భంగా మంత్రి భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు సదాలక్ష్మికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.


పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రాఖి కట్టి మిఠాయి తినిపించిన సదాలక్ష్మి

# కూకట్‌పల్లి నియోజకవర్గానికి 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి అభివృద్ధి చేసిందేమీ లేదు

**కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి చెందింది... బహిరంగ చర్చకు సిద్ధమా?**

**మొదటిసారి కౌన్సిలర్ గా పోటీ చేసినప్పుడు నీ ఆస్తులు ఎంత ప్రస్తుతం మీ ఆస్తుల విలువ ఎంత...?**

**నియోజకవర్గంలోని చెరువులను, నాళాలు, కుంటలను కబ్జా చేసి సొమ్ము చేసుకున్నది ఎవరు?**

**22ఏ విషయంలో కృష్ణరావు ఉరి, హత్య, ఆత్మహత్య" అంటూ ప్రజల సానుభూతి కోసం నాటకాలు**

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన బండి రమేష**

**కూకట్ పల్లి, ఆగస్టు 29 (ప్రభాత ఉదయం)**



పది సంవత్సరాలు శాసనసభ్యుడుగా ఉన్న కృష్ణారావు కూకట్ పల్లి నియోజకవర్గానికి చేసిందేమీ లేకపోగా స్థాయిని మించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చౌకబారు విమర్శలు చేస్తున్నాడని ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ తాము సహించబోమని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. కృష్ణారావు హయాంలో నియోజకవర్గ పరిధిలోని చెరువులు నాళాలు కుంటలు మొత్తం కబ్జా చేశారని ఆయన ధ్వజమెత్తారు హస్మత్ పేట సర్వే నెంబర్ వన్ లో 100 ఎకరాలకు పది ఎకరాలు మిగిల్చారని అల్లాపూర్ లో నాలుగు ఎకరాలకు 2 ఎకరాలు, గోపాల్ నగర్ లో 10 ఎకరాల ఖాళీ స్థలాన్ని కబ్జా చేసి కృష్ణారావు అతని అనుచరులు సొమ్ము చేసుకున్నారని రమేష్ విమర్శించారు. పిజెఆర్ హయాం నుంచి నేటి వరకు కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధిపై టిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని రమేష్ సవాల్ విసిరారు. మొదటిసారి కౌన్సిలర్ గా పోటీ చేసినప్పుడు నీ ఆస్తులు ఎంత ప్రస్తుతం మీ ఆస్తుల విలువ ఎంత అంటూ ఎమ్మెల్యే కృష్ణారావును ప్రశ్నించారు బండి రమేష్ శనివారం కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో బ్లాక్, డివిజన్ అధ్యక్షులతో కలిసి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూనే టీఆర్ఎస్ పాలనపై నిప్పులు చెరిగారు. 22 ఏ విషయంలో కృష్ణరావు " ఉరి, హత్య, ఆత్మహత్య" అంటూ ప్రజల సానుభూతి కోసం నాటకాలు ఆడుతున్నాడని అతన్ని చంపాల్సిన అవసరం మాకు లేదన్నారు ముఖ్యమంత్రిపై విమర్శలు చేసే సమయంలో నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని రమేష్ కృష్ణారావును హెచ్చరించారు. హౌసింగ్ బోర్డ్ స్థలాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమ్ముకుంటుందన్న కృష్ణారావు విమర్శ పై రమేష్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు టిఆర్ఎస్ హయాంలో వేల ఎకరాల ప్రభుత్వ భూములను విచ్చలవిడిగా అమ్ముకున్నారని అది నీకు కనిపించలేదా అని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంగా వారికి ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్తు, గ్యాస్, రేషన్ కార్డులు పంపిణీ, పెట్రోల్ బంకులు, బస్సులు, ఇందిరమ్మ ఇళ్లు కేటాయింపు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. రానున్న ప్రతి ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందన్నారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం ఫ్లైఓవర్లు అండర్పాస్ బ్రిడ్జిలు, లింకు రోడ్స్, స్కై వాక్ వంతెనలు నిర్మిస్తుందన్నారు. రాష్ట్ర ప్రజల వైద్యం కోసం రూ.10 లక్షల బీమా సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రభుత్వం రాగానే 70 వేల మందికి ఉద్యోగఅవకాశాలు కల్పించిందని, విద్యా విధానంలో నూతన వరవడినిప్రవేశపెట్టిందన్నారు.

# జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని పోటీల నిర్వహణ

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29 (ప్రభాత ఉదయం)**





అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకగా నిర్వహించినటువంటి ప్రత్యేక వేడుకలను ఘనంగా ప్రారంభించారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వం తో పాటు క్రమశిక్షణ, ఏకాగ్రత, నాయకత్వ లక్షణాలు జట్టుగా పనిచేసే తత్వం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడ పోటీల నిర్వహణ విద్యార్థులకు ఒత్తిడి నుండి ఉపశమనం కలగడమే కాకుండా రోజు వారి ప్రక్రియలో ఎదురవుతున్నటువంటి సమస్యలను సైతం అధిగమించవచ్చని విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో చాటాలని ఆకాంక్షించారు అదే విధంగా విద్యార్థుల్లో క్రీడ స్ఫూర్తిని పెంపొందిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ దిగ్గజ హాకీ క్రీడాకారుడు - హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని వారు చెప్పారు వేడుకలలో భాగంగా విద్యార్థులకు పలు క్రీడ పోటీలను నిర్వహించడం జరిగినదని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల విద్యార్థులకు వాలీబాల్, ఫుట్బాల్, ఖో-ఖో, కబడ్డీ, హ్యాండ్ బాల్, వాలీబాల్ తదితర క్రీడల పోటీలను నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు



# నంగునూర్‌లో పూజల హరికృష్ణ జన్మదిన వేడుకలు

**సిద్దిపేట(నంగునూర్, ఆగస్టు 29(ప్రభాత ఉదయం)**

సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ జన్మదిన వేడుకలు నంగునూర్ మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. బాణాసంచా పేల్చారు. పూజల హరికృష్ణకు నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎంసి వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి పూజల హరికృష్ణ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రజల కోసం మరింతగా సేవలందించాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాపోలు రాజబహదూర్ రెడ్డి, ఎండి. ఇమ్రాన్, కర్ణకంటి.రవీంద్ర చారి, సర్పంచులు రాధాకృష్ణ మైపాల్ రెడ్డి, రంగు. అశోక్, రంగారెడ్డి, రాజేశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, జీవన్ నాయక్, ప్రభాకర్, సామ్ రెడ్డి, సంతోష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కాటన్ కనకయ్య, చిన్న అజ్జత్,వెంకటేష్, రమేష్,గుండాల శ్రీను కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఓటర్ల తొలగింపుపై సీఈసీకి సీఎం రేవంత్ రెడ్డి లేఖ

మొదటి పేజీ తరువాయి...

స్వీకరించే సమయాన్ని మరో నాలుగు వారాల పాటు పొడిగించాలని లేఖలో స్పష్టంగా కోరారు. దీంతో పాటు, అత్యధికంగా ఓటర్ల సంఖ్య ఉన్న హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో పరిశీలన ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా సాగేందుకు అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను తక్షణమే నియమించాలని సూచించారు. గ్రామసభలు, పురపాలక వార్డుల్లో ఓటర్ల జాబితాను బిగ్గరగా చదివి వినిపించాలని, పట్టణ ప్రాంతాల్లో హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేసి ఎస్ఐఆర్ ప్రక్రియను వికేంద్రీకరించడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# తుమ్మిడిహట్టి బ్యారేజీ: మహారాష్ట్ర అంగీకారమే లక్ష్యమన్న మంత్రి ఉత్తమ్

మొదటి పేజీ తరువాయి...

నిర్మాణం వల్ల చేకూరే ప్రయోజనాలు, మహారాష్ట్రలో ముంపు ప్రభావం, గ్రావిటీ ద్వారా నీటి తరలింపునకు ఉన్న సాధ్యాసాధ్యాలపై విస్తృతంగా సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం నిరంతరం జరిపిన సంప్రదింపుల ఫలితంగానే, కేంద్రం చొరవతో ఇరు రాష్ట్రాల మధ్య అధికారిక చర్చలు ప్రారంభం కావడం ఒక సానుకూల పరిణామమని మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.



# రెండు రోజుల్లో 22-ఏ జాబితా నుంచి నిజమైన ప్రైవేట్ ఆస్తుల తొలగింపునకు కలెక్టర్ హామీ

**ఆస్తి యజమానుల సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తా: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**మేడ్చల్--మల్కాజ్‌గిరి, ఆగస్టు 29(ప్రభాత ఉదయం)**

యు ఎల్ సి /22-ఏ నిషేధిత ఆస్తుల జాబితాలో చేర్చబడిన నిజమైన ప్రైవేట్ ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో యునైటెడ్ ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్ కార్యవర్గ సభ్యులు, వివిధ కాలనీల ఆర్ డబ్ల్యు ఏ ప్రతినిధులు, ప్రభావిత ఆస్తుల యజమానులు ఈరోజు మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీతారాం నగర్, బాలరాం నగర్, ఆదర్శ నగర్, మల్లికార్జున నగర్, కాకతీయ నగర్, డిఫెన్స్ కాలనీ, జుపల్లి హోమ్స్ గేటెడ్ కమ్యూనిటీ, ఆర్.కె. పురం ఆఫీసర్స్ కాలనీ, ఈస్ట్ ఆనంద్‌బాగ్--శ్రీనగర్ కాలనీ, అల్వాల్--శ్రీధామ్ కాలనీ తదితర ప్రాంతాలకు చెందిన ప్రతినిధులు తమ ఆస్తులకు సంబంధించిన టైటిల్, లింక్ డాక్యుమెంట్లతో పాటు వినతిపత్రాలను కలెక్టర్‌కు సమర్పించారు. నిజమైన ప్రైవేట్ ఆస్తులను యు ఎల్ సి /22-ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించి, చట్టబద్ధమైన ఆస్తి యజమానులకు తమ ఆస్తులపై హక్కులను స్వేచ్ఛగా వినియోగించుకునే అవకాశం కల్పించాలని వారు కోరారు. ముఖ్యంగా ఆర్.కె. పురం ఆఫీసర్స్ కాలనీ, డిఫెన్స్ కాలనీతో పాటు సీతారాం నగర్ కాలనీలోని సర్వే నంబర్లు 109, 111కు సంబంధించిన దీర్ఘకాలిక టైటిల్ రికార్డులను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వినతిపత్రాలు, సమర్పించిన ఆధార పత్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రెండు రోజుల్లో తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈరోజు ఆధార పత్రాలు సమర్పించిన సర్వే నంబర్లను పరిశీలించి, అర్హత ఉన్న నిజమైన ప్రైవేట్ ఆస్తులను 22-ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. టైటిల్ , లింక్ డాక్యుమెంట్ల ద్వారా వ్యక్తిగత ఆస్తి యజమానులు తమ యాజమాన్య హక్కులను నిరూపించగలిగితే, అలాగే అర్బన్ ల్యాండ్ సీలింగ్ చర్యల కింద ప్రభుత్వం సంబంధిత భూమిని స్వాధీనం చేసుకోకపోతే, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం చట్టబద్ధమైన యాజమాన్య హక్కులు రక్షించబడతాయని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, నిజమైన ఆస్తి యజమానుల సమస్యల పరిష్కారానికి తన పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. 22-ఏ జాబితాలో ఆస్తులు చేర్చబడిన కారణంగా చట్టబద్ధమైన యజమానులు అనవసర ఇబ్బందులు ఎదుర్కోకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తామని, సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రజక సేవా సంఘం స్థల అభివృద్ధికి నిధుల మంజూరుపై కలెక్టర్ సానుకూల స్పందనఅదేవిధంగా నేరేడ్మెట్ రామకృష్ణాపురానికి చెందిన తెలంగాణ రజక (దోబీ) సేవా సంఘం ప్రతినిధులు కూడా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి, సర్వే నంబర్ 222లో కేటాయించిన 10 గుంటల స్థలంలో వాషింగ్ వర్క్‌షెడ్, బోర్‌వెల్ పంప్‌హౌస్, ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో బి.టి. శ్రీనివాసన్, రాఘవేంద్రరావు, అచ్యుత్ రావు, గోపాల్ రెడ్డి, మోహన్ కుమార్, రఘుదేవ్, మహాపాత్ర, రఫీక్, నరేష్, రాము యాదవ్, డోలి రమేష్, శ్రీధర్ గౌడ్, భాస్కర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, శోభన్ బాబు, శివ యాదవ్, రమేష్, చిందం శ్రీనివాస్, జె.కె. సాయి, రామకృష్ణ, కపిల్ రావు, ఈశ్వరరావు, అనిల్ రెడ్డి, శ్రీనివాస్, రజక సంఘం సభ్యులు కృష్ణ, కిషన్, శంకర్, రాములు, బాలరాజ్‌తో పాటు ప్రభావిత కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**

**కూకట్‌పల్లి, ఆగస్టు 29 (ప్రభాత ఉదయం)**

కూకట్‌పల్లి నియోజకవర్గం, కేపీహెచ్‌బీ కాలనీలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మాధవ్‌బాగ్ అడ్వాన్స్‌డ్ ఆయుర్వేద క్లినిక్స్ & హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంప్ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు, కొలెస్ట్రాల్, రక్తపోటు, థైరాయిడ్, అధిక బరువు వంటి జీవనశైలి సంబంధిత సమస్యలపై ప్రజలు ముందస్తుగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ మెగా మెడికల్ క్యాంప్‌లో ఉచిత ల్యాబ్ పరీక్షలు, వైద్యుల సంప్రదింపులు, డైట్ సలహాలు, వ్యక్తిగత ఆయుర్వేద మార్గదర్శకత్వం, జీవనశైలి కౌన్సెలింగ్ వంటి సేవలను అందించడం పట్ల నిర్వాహకులను ఆయన అభినందించారు. ప్రజలకు ఆరోగ్య సేవలను మరింత చేరువ చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిర్వహించాలని రాజేశ్వరరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కుమారస్వామి, రఘురాం, మాధవ్ బాగ్ క్లినిక్ వారి సభ్యులు స్థానిక బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సిఈఐఆర్ పోర్టల్‌తో పోగొట్టుకున్న ఫోన్లు లభ్యం

**రూ.15 లక్షల 50 వేల విలువగల 98 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత**

**బాలానగర్ డివిజన్ ఏసీపీ నరేష్ రెడ్డి**

కూకట్ పల్లి, ఆగస్టు 29 (ప్రభాత ఉదయం) బాలానగర్ ఏసీపీ డివిజన్ పరధిలోని బాలానగర్, అల్లాపూర్, కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ ప్రాంతాల్లో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు బాలానగర్ డివిజన్ పోలీసులు ఊరటనిచ్చారు. సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి స్వాధీనం చేసుకున్న 98 మొబైల్ ఫోన్లను, దాదాపు రూ.15 లక్షల 50 వేలు ఉంటుందని, శనివారం ఏసీపీ నరేష్ రెడ్డి తన కార్యాలయంలో బాధితులకు స్వయంగా అందజేశారు. ఫోన్లను తిరిగి పొందిన బాధితులు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ఏమాత్రం ఆందోళన చెందవద్దని, వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లోని సైబర్ హెల్ప్ డెస్క్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. సిఈఐఆర్ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా పోయిన ఫోన్ల వివరాలను నమోదు చేస్తే, సాంకేతిక పరిజ్ఞానంతో వాటిని త్వరగా గుర్తించి యజమానులకు అప్పగిస్తామని తెలిపారు. అనంతరం, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించి ఫోన్లను రికవరీ చేసిన బాలానగర్ సీఐ ప్రశాంత్, అల్లాపూర్ సీఐ నవీన్ కుమార్, కూకట్ పల్లి సీఐ స్వామి గౌడ్, డీఐలు బానోత్ సక్రమ్, శేఖర్ రెడ్డి, క్రైమ్ టీమ్ ఏఎస్ఐ హనుమయ్య, కానిస్టేబుల్ లను ఇతర సిబ్బందిని ఏసీపీ అభినందించారు.



# ఎస్.టి.పి ప్లాంట్ నుంచి వస్తున్న దుర్వాసన...భారీ శబ్దాలతో ఇబ్బంది పడుతున్న స్థానిక ప్రజలు

**తక్షణమే సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**


**కూకట్ పల్లి, ఆగస్టు 29 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ లోని రెయిన్బో విస్టా వద్ద ఎస్.టి.పి ప్లాంట్ ను శనివారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. ప్రధానంగా ఆ చుట్టుపక్కల ప్రాంత ప్రజలు ఎస్.టి.పి ప్లాంట్ నుంచి వస్తున్న దుర్వాసన, భారీ శబ్దాలతో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఫతేనగర్, కెపిహెచ్బి ప్రాంతాల్లో నిర్మించిన ప్లాంట్లు వద్ద ఈ సమస్య లేదని ఇక్కడే ఎందుకు ఈ విధంగా వస్తుందో అధికారులు వెంటనే పరిశీలించి పరిష్కారం చూపాలని, లేనియెడల తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సమస్యను పరిష్కరించే దిశగా వెళ్లాలని ఏమైనా ఇబ్బంది ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, జనరల్ సెక్రటరీ వెంకటేష్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్ ఉన్ నబీ సందర్భంగా నిర్వహించిన రక్తదానాలలో 655 యూనిట్ల సేకరణ

బుద్వేల్, ఆగస్టు 29 (ప్రభాత ఉదయం)

శివరాంపల్లి రాఘవేంద్ర కాలనీ లో గల తలసేమియ సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం మిలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా అసఫియా స్టేట్ సెంట్రల్ లైబ్రరీ లో నిర్వహించిన మెగా రక్త దాన శిభిరంలో 400 మంది యువకులు రక్త దానం చేయడం సం తోషకరమైన విషయమని తలసేమియ సికిల్ సెల్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్ తెలి పారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్ మాట్లాడుతూ, 17వ మిలాద్ రక్తదాన శిభిరాల ద్వారా నగర వ్యాప్తంగా నిర్వహించిన రక్త దాన శిబిరాలలో విశేష స్పందన లభించిందన్నారు. ఇతర చోట ఏర్పాటు చేసిన శిబిరాల ద్వారా మరో 255 యూనిట్ల రక్తం వచ్చిందన్నారు. మొత్తం కలిపి 655 యూనిట్లు రక్తాన్ని దాతలు విరాళంగా ఇవ్వడం తలసేమియ రోగులకు ఎంతో ఉపయోగకరం అని





రక్త దానం చేస్తున్న యువకులు



గుర్తు చేశారు. రక బిదాన శిబిరంలో తలసేమియ సికిల్ సెల్ సొసైటీ సీఈఓ, కార్యదర్శి డాక్టర్ సుమన్ జైన్, ఉపాధ్యక్షురాలు రత్నవల్లి కొత్తపల్లి, సంయుక్త కార్యదర్శులు ఆలీం బేగ్, మహ్మద్ అమీన్, శివ రతన్, దుర్గాదేవి లు పాల్గొన్నారు. రక్తదాతలకు తలసేమియ సికిల్ సెల్ సొసైటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది. ఈ సం వత్సరం నిర్వహించిన రక్తదానాలలో పెద్ద మొత్తంలో రక్తదాతలు పాల్గొన్న శిబిరం కావడంతో పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేస్తాం..

## ఇందిరమ్మ ఇళ్లపై ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కీలక సమీక్ష

రాజేంద్రనగర్,ఆగస్టు29(ప్రభాత ఉదయం)

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అధికారులను ఆదేశించారు.శనివారం ఉదయం తన క్యాంపు కార్యాలయంలో హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో ఇందిరమ్మ ఇండ్లపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక,అర్హతల పరిశీలన,ఇండ్ల నిర్మాణం,మౌలిక సదుపాయాల కల్పన,పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకం ద్వారా సొంతింటి కల నెరవేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు.అర్హులైన ఒక్క కుటుంబం కూడా నష్టపోకుండా చూడాలని,లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పూర్తి పారదర్శకత



పాటించాలని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని సూచించారు.ఇండ్ల నిర్మాణానికి సంబంధించి లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలని,అవసరమైన చోట తాగునీరు,విద్యుత్,రోడ్లు తదితర మౌలిక సదుపాయాలను కల్పించేలా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.పేద ప్రజలకు సొంత ఇల్లు అనేది కేవలం ఒక కల మాత్రమే కాకుండా ఆత్మగౌరవానికి సంబంధించిన అంశం, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఇండ్ల నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సకాలంలో సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా సమస్యలను అధికారులు బాధ్యతగా పరిష్కరించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో రాజేంద్రనగర్ డీసీ సురేందర్,అత్తాపూర్ డీసీ మల్లయ్య,నార్సింగి సర్కిల్ డీసీ లక్ష్మారెడ్డి,శంషాబాద్ డీసీ సుమన్‌రావు,హౌసింగ్ పీడీ చెంబె నాయక్‌తో పాటు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల పై అధికారులతో సమావేశమైన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

# స్థలాలు ఉండి ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేయాలి: ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

బుద్వేల్, ఆగస్టు 29 (ప్రభాత ఉదయం)

అర్హులైన పేదలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ పారదర్శకంగా ఇండ్ల ప్రక్రియ ను వేగవంతం చేయాలని సంబందిత అధికారులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్లపై రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గం పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక, మౌళిక సదుపాయాల కల్పన, పంపిణీకి సంబందించిన పలు కీలక అంశాలపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులతో చర్చించారు. స్థలాలు ఉండి ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని 369 దరఖాస్తులు, రాజేంద్రనగర్ సర్కిల్ లో ఉన్న 326 దరఖాస్తులు, శంషాబాద్ సర్కిల్ లోని 901 దరఖాస్తులు, నార్సింగి లోని 824 దరఖాస్తులను ఇం దిరమ్మ కమిటీ లలో పెట్టి అర్హుల జాబితా ను ఫైనల్ చేయాలన్నారు. ఈ సమావేశంలో రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు బి సురేందర్ రెడ్డి, మల్లయ్య, నార్సింగి డిప్యూటీ కమిషనర్ లక్షా రెడ్డి, శంషాబాద్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ చెంబె నాయక్ లు పాల్గొన్నారు.




# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారిన మజ్లిస్ పార్టీ శాసన మండలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్ సస్పెన్షన్

బుద్వేల్, ఆగస్టు 29 (ప్రభాత ఉదయం) :



మీర్జా రహ్మత్ బేగ్

శాసనమండలి సభ్యులుగా ఉన్న మజ్లిస్ పార్టీ నాయకులు మీర్జా రహ్మత్ బేగ్ ను మజ్లిస్ పార్టీ నుంచి బహిష్కరించడం జరిగిందని ఆ పార్టీ సంయుక్త కార్యదర్శిగా ఉన్న ఎస్ ఎ హుస్సేన్ అన్వర్ ట్విట్టర్ లో ప్రకటించడం రాజేంద్రనగర్ నియోజకవర్గం లో చర్చనీయాంశం గా మారింది. మీర్జా రహ్మత్ బేగ్ కు రాజేంద్రనగర్ నియోజకవర్గంతో సత్సంబందాలు ఉన్నాయి. ఆయన నివాసం కూడా నియోజకవర్గం పరిధిని ఆనుకుని ఉన్న ఇబ్రహీంబాగ్ కావడం గమనార్హం. మీర్జా రహ్మత్ బేగ్ ను పార్టీ నుంచి బహిష్కరించిన మజ్లిస్ అదిష్టానం ఆయన శాసనమండలి సభ్యత్వానికి కూడా రాజీనామ చేయాలని ఆదేశాలిచ్చినట్లు ప్రచారం జరుగుతుంది. ఈ విషయమై రాజేంద్రనగర్ నియోజకవర్గం లో జోరుగా చర్చ జరుగుతుంది.

**మీర్జా రహ్మత్ బేగ్ మజ్లిస్ పార్టీ నుంచి బహిష్కరణకు అనేక కారణాలు ?**

శాసన మండలి సభ్యులుగా ఉన్న మీర్జా రహ్మత్ బేగ్ అత్తాపూర్ ప్రాంతంలో ఓ మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే అక్కడి యువకులు పట్టుకుని దేహశుద్ధి చేశారని, అందుకు సంబందించిన వీడియో ఒకటి పార్టీ అదినేత అసదుద్దీన్ ఓవైసీ కి యువకులు పంపించారని ఒక వాధన వినిపిస్తుంది. హిమాయత్ సాగర్ వద్ద ఉన్న ఓ భూ వివాధంలో మీర్జా రహ్మత్ బేగ్ పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకున్నారని, అందుకే పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు. కొందరు చెప్పుకుంటున్నారు. లండన్ లో జరిగిన ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ కుమార్తె వివాహం కు సంబందించిన వీడియోలు బయటకు రావడంలో మీర్జా రహ్మత్ బేగ్ పాత్ర ఉందనేది మరో వాధన గా వినిపిస్తుంది

**నోరు విప్పని మజ్లిస్ నాయకులు :**

శాసనమండలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్ ను మజ్లిస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం గురించి ఆ పార్టీ నాయకులు ఎక్కడ నోరు విప్పడం లేదు. ఈ అంశంపై ఎవరు ఎలాంటి ప్రకటన లు చేయవద్దని పార్టీ అదిష్టానం నుంచి ఆదేశాలు అందినట్లు తెలుస్తుంది.

**ఏ ఐ ద్వారా సృష్టించిన వీడియోలవి: మీర్జా రహ్మత్ బేగ్**

ఉమ్ర కు వెళ్లిన సమయంలో సోషల్ మీడియా ద్వారా మీర్జా రహ్మత్ బేగ్ మాట్లాడుతూ, ఏ ఐ ద్వారా సృష్టించిన అశ్లీల వీడియోలను చూపి బ్లాక్ మెయిల్ చేస్తున్న కొందరిపై సైబర్ క్రైమ్ పోలీసులకు, గోల్కొండ పోలీసులకు ఫిర్యాదు చేశానని తెలిపారు. తనను, మజ్లిస్ పార్టీ ని, పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ ని అప్రతిష్ట పాలు చేయడానికి కుట్ర పన్నారని వాపోయారు. తనకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు.

**మజ్లిస్ పార్టీ ఎందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేశారో చెప్పాలి : గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్**

మజ్లిస్ శాసన మండలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్ ను ఆ పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేశారో తెలపాలని గోషమాల ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్ చేశారు. మీర్జా రహ్మత్ బేగ్ సెక్స్ స్కాండల్ లో నిందితుడని, అతనిపై భూకబ్జాలు కూడా ఉన్నాయని ఆరోపించారు.

**తమ కు ఎలాంటి ఫిర్యాదు లు రాలేదు : అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ ఎ సీతయ్య**

శాసనమండలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్ కు సంబందించి తమకు ఎలాంటి ఫిర్యాదు లు రాలేదని అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ ఎ సీతయ్య తెలిపారు. మీర్జా రహ్మత్ బేగ్ సైతం తనపై అసత్య ఆరోపణలు చేసు సన్నారని, సైబర్ క్రైం లో ఫిర్యాదు చేసాడని ప్రచారం లో ఉంది. మీకేమైన తెలుసా అని అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ ఎ సీతయ్య ను వివరణ కోరగా తనకు మీర్జా రహ్మత్ బేగ్ పై జరిగిన దాడి గురుంచి అసలు తెలియదన్నారు.

# ఈ నెల 26 తేదీన వివాహిత ఆత్మహత్య కేసులో ఇద్దరు నిందితులని రిమాండ్ కి తరలించిన రాజేంద్రనగర్ పోలీసులు

బుద్వేల్ , ఆగస్టు 29 (ప్రభాత ఉదయం) :

ఈ నెల 26 న భర్త మరో మహిళతో అక్రమసంబంధం పెట్టుకొని భార్యను వేధింపులకి గురిచేసి భార్య బలవన్మరణానికి కారణం అయినా భర్త కృష్ణ, మరో మహిళా అయిన అనూష ను రాజేంద్రనగర్ పోలీసులు అరెస్ట్ చేసి రాజేంద్రనగర్ కోర్ట్ లో ప్రొడ్యూస్ చేయగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. దానితో నిందితులనిద్దరిని పోలీసులు చంచల్ గూడా జైల్ కి తరలించారు. _

# ఇన్‌స్టాగ్రామ్‌లో ఉమ్రా ప్యాకేజీ పేరుతో మోసం..

## నిందితుడి అరెస్ట్



మహ్మద్ ఇమ్రాన్

బుద్వేల్, ఆగస్టు 29 (ప్రభాత ఉదయం) :

ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా వేదికగా ఉమ్రా యాత్ర ప్యాకేజీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న ముఠా గుట్టును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు రట్టు చేశారు. ఈ కేసులో ఒక నిందితుడిని అరెస్ట్ చేసి, అతడి వద్ద నుంచి సెల్‌ఫోన్‌తో పాటు కేసుకు సంబంధించిన కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. మెదక్‌కు చెందిన సయ్యద్ అఫ్సరుద్దీన్ ప్రస్తుతం దుబాయ్‌లో ఉంటూ "టూర్స్ బి2బిఉమ్రాహ్ " పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో ఉమ్రా యాత్ర ప్యాకేజీలకు సంబంధించిన ప్రకటనలు ఇస్తున్నాడు. మాదాపూర్‌లోని ఆర్బిట్ టవర్స్‌ను కేంద్రంగా చేసుకుని ట్రావెల్ వ్యాపారం నిర్వహిస్తూ, సోషల్ మీడియా ప్రకటనల ద్వారా సంప్రదించిన బాధితులను నమ్మించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.రాఘవేంద్ర కాలనీకి చెందిన ఇంజనీర్ జీషాన్ సాద్ రాబోయే రంజాన్ మాసంలో కుటుంబ సభ్యులతో కలిసి ఉమ్రా యాత్రకు వెళ్లేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో ఇన్‌స్టాగ్రామ్‌లో "టూర్స్ బి2బిఉమ్రాహ్ " పేజీని చూసి అందులో ఉన్న ఫోన్ నంబర్‌కు సంప్రదించాడు. తన పేరు సయ్యద్ అఫ్సరుద్దీన్‌గా పరిచయం చేసుకున్న వ్యక్తి ఉమ్రా యాత్ర ఏర్పాట్లకు రూ.4 లక్షలు ఖర్చవుతుందని చెప్పడంతో బాధితుడు నమ్మి విడతలవారీగా రూ.3.50 లక్షలు బదిలీ చేశాడు.అయితే డబ్బులు తీసుకున్న అనంతరం నిందితుడు వీసా, ప్రయాణ పత్రాలు అందించకుండా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి అందుబాటులో లేకుండా పోయాడు. దీంతో మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు మైలార్‌దేవ్‌పల్లి పోలీసులను ఆశ్రయించాడు. పోలీసుల విచారణలో ఇదే విధంగా నిందితులు మరికొంతమంది నుంచి కూడా లక్షలాది రూపాయలు వసూలు చేసి మోసాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో బహదూర్‌పురాకు చెందిన ఫొటోగ్రాఫర్ మహమ్మద్ ఇమ్రాన్ (30) ను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడైన సయ్యద్ అఫ్సరుద్దీన్ ప్రస్తుతం దుబాయ్‌లో ఉండటంతో పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

**ప్రజలకు పోలీసుల హెచ్చరిక...**

సోషల్ మీడియాలో వచ్చే ఉమ్రా యాత్ర, ట్రావెల్ ప్యాకేజీల ప్రకటనలను చూసి వెంటనే డబ్బులు చెల్లించవద్దని పోలీసులు సూచించారు. సంబంధిత ట్రావెల్ సంస్థకు సంబంధించిన పూర్తి వివరాలు, అనుమతులు, క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నగదు బదిలీ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి..

## బకాయిలు చెల్లించకుంటే పోరాటం ఉధృతం :తోకల శ్రీనివాస్‌రెడ్డి

రాజేంద్రనగర్,ఆగస్టు29(ప్రభాత ఉదయం)



రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్ చౌరస్తాలో బీజేపీ రాష్ట్ర శాఖ చేపట్టిన "ఫీజు బకాయి--బీజేపీ లడాయి"కార్యక్రమంలో భాగంగా బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్‌గౌడ్ చేపట్టిన ఒకరోజు నిరాహార దీక్షకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, రాజేంద్రనగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల ఉన్నత విద్యకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంతో కీలకమని,బకాయిలు పేరుకుపోవడంతో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు.పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఫీజులు చెల్లించలేక చదువులు కొనసాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకుండా వెంటనే పెండింగ్ బకాయిలను విడుదల చేసి కళాశాలలకు చెల్లింపులు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని 10లక్షల మంది విద్యార్థుల భవిష్యత్‌ను ప్రభుత్వం అంధకారంలోకి నెట్టిందని మండిపడ్డారు. వెంటనే మొత్తం బకాయిలు విడుదల చేయాలని, లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని,దీంతో విద్యార్థులు ఉన్నత చదువులతో పాటు ఉద్యోగావకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల విడుదలలో జాప్యం కారణంగా విద్యార్థుల చదువులు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడకూడదని అన్నారు.విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం,ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల విడుదల కోసం బీజేపీ చేపడుతున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. విద్యార్థుల హక్కుల కోసం బీజేపీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుం దని తోకల శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మలేష్‌యాదవ్, శ్రీధర్, మల్లారెడ్డి, మమత,బొక్క బాల్‌రెడ్డి,వెంకయ్య,సేవెల్ల మహేందర్,అంజన్‌కుమార్, అభినవ్‌గౌడ్, బతుకు శ్రీనివాస్‌యాదవ్,మహేష్‌యాదవ్, వంశీయాదవ్,నిరుడు శేఖర్, పవన్‌సాయి, నాగేష్, రవికాంత్,ఎస్.వెంకటేష్,పీ.సందీప్,ఏ.జనార్ధన్,జీ.పాండు యాదవ్, వీరేందర్, బబ్లూ, శ్రీకాంత్‌రెడ్డితో పాటు జిల్లా,మున్సిపాలిటీ,డివిజన్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాటేదాన్‌లో 2 కిలోల గంజాయి పట్టివేత

## ముగ్గురిని అరెస్ట్ చేసిన మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు

బుద్వేల్ , ఆగస్టు 29 (ప్రభాత ఉదయం) :

మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాటేదాన్ పారిశ్రామిక వాడలో గంజాయి తరలిస్తున్న ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి సుమారు 2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం..కాటేదాన్ పారిశ్రామిక వాడలో అనుమానాస్పదంగా సంచరిస్తున్నఒడిశా బాలేశ్వర్‌కు చెందిన షిబా జెనా (24) , రాజు ఘడాయి (32) , దీపక్ కుమార్ సాహు (30) ముగ్గురిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి లభించింది. దీంతో గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్ట్ చేశారు.ముగ్గురిలో షిబా జెనా, రాజు ఘడాయి కూలీలుగా పనిచేస్తుండగా దీపక్ కుమార్ సాహు పాన్‌షాప్ నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గంజాయి ఎక్కడి నుంచి తీసుకువచ్చారు, ఎక్కడికి తరలిస్తున్నారు, ఈ వ్యవహారంలో మరెవరైనా ఉన్నారా అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పదవీ విరమణ పొందిన నిర్మలా జ్యోతి సేవలు అభినందనీయం

రాజేంద్రనగర్,ఆగస్టు29(ప్రభాత ఉదయం)

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,హైదర్గూడ ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయురాలు నిర్మలా జ్యోతి పదవీ విరమణ కార్యక్రమాన్ని శనివారం ఎస్‌వీఎం గ్రాండ్ హోటల్‌లో ఘనంగా నిర్వహించారు.పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు అనిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నిర్మలా జ్యోతి విద్యారంగానికి అందించిన సేవలను కొనియాడారు.హైదర్గూడ ప్రాథమిక పాఠశాలను జాతీయస్థాయిలో ఎంపికయ్యేలా ఆమె చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు.విద్యార్థుల విద్యాభివృద్ధి,పాఠశాల ప్రగతి,విద్యాబోధనలో నాణ్యత పెంపొందించేందుకు నిర్మలా జ్యోతి చేసిన కృషి ప్రశంసనీయమని అన్నారు.ఉపాధ్యాయ వృత్తిని బాధ్యతగా భావించి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన ఆమె సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు.పదవీ




విరమణ అనేది ఉద్యోగ జీవితానికి మాత్రమే ముగింపు అని,సమాజానికి అందించిన సేవలకు ముగింపు కాదని పేర్కొన్నారు.నిర్మలా జ్యోతి భవిష్యత్తులో కూడా విద్యారంగానికి తన అనుభవంతో సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఆమెకు ఆరోగ్యం,సుఖసంతోషాలు కలగాలని కోరుతూ పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు మండల విద్యాధికారి నిర్మలా జ్యోతిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆమెతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ,విద్యార్థుల పట్ల ఆమె చూపిన శ్రద్ధ,బాధ్యతాయుతమైన సేవలను కొనియాడారు.నిర్మలా జ్యోతి మాట్లాడుతూ తన ఉద్యోగ జీవితంలో సహకరించిన అధికారులు,తోటి ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాల అభివృద్ధికి పనిచేసిన రోజులు తన జీవితంలో మరుపురాని అనుభూతులుగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పోచయ్య,అత్తాపూర్ సముదాయ బాధ్యురాలు,ప్రధానోపాధ్యాయురాలు రజియా బేగం,యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపాల్,ప్రధాన కార్యదర్శి వెంకటప్ప,ఎస్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనార్దన్‌చారి,పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షుడు సుదర్శన్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌సాగర్,యాదగిరి, మహేష్, బాలకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్,శివ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీని వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు29(ప్రభాత ఉదయం)**





ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా నోటీసుల పంపిణీనీ వేగవంతం చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై శనివారం ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల్లో మ్యాపింగ్ కానీ, అనామిలిస్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసుల పంపిణీ, హియరింగ్ అంశాలపై అధికారులతో మాట్లాడారు. గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారం తీసుకొని ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. సంబంధిత ఈఆర్వోలు, ఏఈఆర్వోలు తప్పులు లేని, పారదర్శకమైన ఓటరు జాబితాలను రూపొందించేందుకు బూత్ లెవెల్ అధికారులకు తరచూ దిశా నిర్దేశం చేయాలన్నారు. గద్వాల కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా నిర్వహిస్తున్నామని, ఎన్నికల సంఘం నియమావళిని అనుసరించి ముందుకెళుతున్నట్లు చెప్పారు. విసి అనంతరం కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారులకు తగు సూచనలు చేశారు. నోటీసుల పంపిణీని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజూ గరిష్ట సంఖ్యలో నోటీసులను సంబంధిత ఓటర్లకు అందించి, తప్పనిసరిగా అక్నాలెడ్జ్‌మెంట్ పొందాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ల వారీగా, మండలాల వారీగా ప్రతిరోజూ పురోగతిని పర్యవేక్షించాలని, పెండింగ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి మిగిలిన నోటీసుల పంపిణీని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం అధికారి మంజుల, వివిధ మండలాల తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



## భూ సేకరణ ప్రక్రియ వేగవంతం కావాలి

**అవార్డు పూర్తయిన రైతుల ఖాతాల్లో డబ్బులు జమ.**

**సాగునీటి విడుదల విషయంలో స్పష్టతతో ముందుకెళ్లాలి.**

**అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి.**

**సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్, గద్వాల ఎమ్మెల్యే.**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు29(ప్రభాత ఉదయం)**

జిల్లాలో పురోగతిలో ఉన్న వివిధ సాగునీటి ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, అవార్డు పూర్తయిన రైతుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.నెట్టెంపాడు, గట్టు ఎత్తిపోతల పథకాలతో పాటు మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణానికి ఇంకా అవసరమైన భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాజెక్టుల వారీగా వివిధ మండలాల పరిధిలో సేకరించాల్సిన భూములపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీటి పారుదల, రెవిన్యూ, భూ సేకరణ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం త్వరితగతిన పూర్తి అయ్యేందుకు సహకరించాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించినప్పటికీ జిల్లాలో వివిధ రిజర్వాయర్ల పరిధిలో కొంతమంది రైతులు వరి సాగు చేయడం జరిగిందన్నారు. జూరాల కుడి కాలువ పరిధిలో ఉన్న చివరి డిస్ట్రిబ్యూటర్స్ వరకు నీటి సరఫరాపై సంబంధిత ఇరిగేషన్ అధికారులు స్పష్టతతో ఉండాలన్నారు. పంట చేతికి వచ్చేవరకు రైతులు నష్టపోకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఖరీఫ్ సీజన్ ముగిసే వరకు అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలు ఉత్పన్నం అవ్వకుండా ముందుకెళ్లాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టుల భూసేకరణకు ఉన్న అన్ని అడ్డంకులను అధిగమించి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు. సంబంధిత శాఖల అధికారులు నిబద్ధతతో పనిచేసి నెట్టెంపాడు ప్రాజెక్టు పరిధిలోని వివిధ ప్యాకేజీల్లో ఇంకా చేయాల్సిన భూసేకరణను వేగవంతం చేయాల్సి ఉందన్నారు. గట్టు ఎత్తిపోతల పథకానికి అవసరమైన భూసేకరణ కూడా వేగవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో జూరాల ప్రాజెక్టుకే కొద్ది రోజులుగా నిరంతరం ఇన్ఫ్లో ఉండడం వలన నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం ద్వారా పలు రిజర్వాయర్లను నింపుకోవడం జరుగుతుందన్నారు. జూరాల కుడి కాలువతో పాటు వివిధ రిజర్వాయర్ల పరిధిలో కొందరు రైతులు తమ పొలాల్లో వరి సాగు చేసినప్పటికీ సరైన ప్రణాళికను అవలంబిస్తే పంటలు చేతికొచ్చే వరకు సాగునీరు అందించవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కొన్నేళ్లుగా జిల్లాలోని రైతులకు సాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విజయవంతంగా ఖరీఫ్, రబీ సీజన్లను నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నప్పటికీ జూరాల ప్రాజెక్టుకు ఎగువన ఉన్న జలాశయాల నుంచి వరద రావడంతో జిల్లాకు మేలు జరుగుతోందన్నారు. రైతులు ఆరుతడి పంటలతోనూ ప్రయోజనం పొందేలా ఇప్పటికే జిల్లా అధికార యంత్రాంగం అవగాహన కల్పించడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, ఇరిగేషన్ సిఈ రహీముద్దీన్, ఎస్ఈ కేశవరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, పలు మండలాల తహసిల్దార్లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు29 (ప్రభాత ఉదయం)**

విద్యార్థులకు మెరుగైన విద్యా, మౌలిక సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులను ఆదేశించారు.శనివారం ధరూర్ మండలంలోని గుడ్డెం దొడ్డి గ్రామంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు,జూనియర్ కళాశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యార్థులకు అందుతున్న విద్య, వసతి, భోజనం,తాగునీరు, పరిశుభ్రత తదితర సౌకర్యాలను పరిశీలించి, ప్రిన్సిపాల్, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు,వారి ఆరోగ్యం,భద్రత,సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతగా, పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వంటశాల మరియు భోజనశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. తాగునీరు,వసతి గృహాలు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థుల సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈ తనిఖీలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి చేసిన సర్పంచ్

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు29 (ప్రభాత ఉదయం)**




ధరూర్ మండలం పార్చర్ల గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను శనివారం అందజేశారు. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శారదమ్మ, నాయకులు కావలిరాముడు, కావలి లక్ష్మన్న, భాస్కర్‌రెడ్డి, పెద్ద వెంకటేష్, గుంత ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# సైక్లింగ్ క్రీడతో శారీరక ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ - డాక్టర్ ఊట్కూరి నరేందర్‌రెడ్డి





**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29 (ప్రభాత ఉదయం)**

ఆధునిక కాలంలో సైక్లింగ్‌క్రీడకు ఆదరణ పెరుగుతోందని, ఈ క్రీడ వల్ల వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు పర్యావరణ సమతుల్యతకు దోహదపడుతుందని కరీంనగర్ జిల్లా సైక్లింగ్‌అసోసియేషన్ హానరరీ చైర్మన్‌డాక్టర్ ఊట్కూరి నరేందర్‌రెడ్డి అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా సైక్లింగ్ అసోసియేషన్, శాతవాహన లయన్స్ క్లబ్, లీడ్‌ఇండియా నేషనల్ క్లబ్ సంయుక్త నిర్వహణలో చేపట్టిన "రన్‌అండ్ రైడ్" కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాభిమానులు, క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరు కనీసం 45 నిమిషాల పాటు శారీరక వ్యాయామం చేస్తూ తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. అన్ని వయస్సుల వారు సైక్లింగ్ చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సైక్లింగ్‌ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్‌కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పట్టణంలో సైక్లింగ్ క్రీడ పట్ల అవగాహన పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా యువత సైకిల్ తొక్కడం తమ దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. అతి త్వరలో జిల్లా సైక్లింగ్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో సైక్లింగ్ పోటీలు నిర్వహించి జిల్లా జట్టును ఎంపిక చేస్తామని, ఎంపికైన అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నెగ్గి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సైకిల్ ర్యాలీ కార్యక్రమం కోర్టు వద్ద ప్రారంభమై ఆర్ అండ్ బి చౌరస్తా, తెలంగాణ చౌక్, మంకమ్మ తోట, రాంనగర్, టెలీ-ఫోన్‌క్వార్టర్స్‌మీదుగా డ్యామ్‌కట్టపై చేరి గేట్ల వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో శాతవాహన లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు లయన్‌మిట్టపెల్లి మహేందర్, లయన్‌నార్ల వేణుగోపాల్, లయన్‌మేకల అరవింద్ బాబు, లయన్‌డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్, సైక్లిస్ట్ అఖిల్, లేక్‌వాకర్స్ అసోసియేషన్ సభ్యులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సఫలం అయ్యారు.



## విద్యా కార్యక్రమాల అమలుపై నెలవారీ సమీక్ష

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు29 (ప్రభాత ఉదయం)**

రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లో శనివారం నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో అమలవుతున్న వివిధ విద్యా కార్యక్రమాల పురోగతిపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.సమావేశంలో ముఖ్యంగా ఫండమెంటల్ లిటరసీ, న్యూమరసి, , ఎల్ఐపి, ఏ ఎక్స్ ఎల్, అకాడమీ ప్యానెల్ ఇన్స్పెక్షన్ టీమ్స్ ద్వారా నిర్వహిస్తున్న తనిఖీలు, అలాగే ప్రీ ప్రైమరీ విద్యకు సంబంధించిన అంశాలపై చర్చించారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాల మెరుగుదల, విద్యా కార్యక్రమాల సమర్థవంతమైన అమలు, పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపుదల తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు , వివిధ మండలాల నుండి హాజరైన మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు పాల్గొన్నారు.



## గ్రామాల్లో అభివృద్ధి, పారిశుద్ధ్యం సక్రమంగా జరిగేలా పనిచేయాలి

### అదనపు కలెక్టర్ డాక్టర్ కె.కిరణ్మయి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు29 (ప్రభాత ఉదయం)**

పెంజర్ల గ్రామంలో అభివృద్ధి, పారిశుద్ధ్య పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ డాక్టర్ కె.కిరణ్మయి.శనివారం కొత్తూరు మండలం పెంజర్ల గ్రామ పంచాయతీలో జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె.కిరణ్మయి పర్యటించి గ్రామంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలోని పారిశుద్ధ్య నిర్వహణ, పల్లె ప్రకృతి వనం , నర్సరీలను పరిశీలించి వాటి నిర్వహణపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పల్లె ప్రకృతి వనం, నర్సరీల్లో మొక్కల సంరక్షణ, వాటి పెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , ఆరోగ్య ఉపకేంద్రం లను సందర్శించి అక్కడ అందుతున్న సేవలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, పిల్లలకు పౌష్టికాహారం, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం కొనసాగించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

## అనుమతులు నిల్... తెల్లవారకముందే అమ్మకాలు ఫుల్!

**ఎక్సైజ్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే దందా...కళ్లు మూసుకున్న అబ్కారీ యంత్రాంగం!**

**మామూళ్ల మత్తులో ఊగుతూ అవార్డులు అందుకోవడం ఏంటి?**

**మండిపడుతున్న గద్వాల ప్రజలు**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు29 (ప్రభాత ఉదయం)**




చేస్తున్నది అక్రమ దందాలకు కొమ్ముకాయడమే... కానీ వేదికలపై మాత్రం 'ఉత్తమ సేవకులు'గా అవార్డులు, ప్రశంసా పత్రాలు అందుకోవడం! ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది పొందిన ప్రశంసా పత్రాల వెనుక అసలు రంగు ఇప్పుడు బయట పడుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గద్వాల జిల్లా కేంద్రంలో ఎక్సైజ్ శాఖ అండదండలతోనే మద్యం మాఫియా విచ్చలవిడిగా రెచ్చిపోతోందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యమే అక్రమ మద్యం విక్రయాలకు ప్రధాన కారణమంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గద్వాల పట్టణంలోని పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, మేలచెర్వు చౌరస్తా ప్రాంతాల్లోని వైన్ షాపుల పక్కన ఉన్న పర్మిట్ రూమ్‌ల పేరుతో తెల్లవారుజామున నుంచే యథేచ్ఛగా అక్రమ మద్యం విక్రయాలు సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ దందాపై అబ్కారీ శాఖ అధికారులు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.తనిఖీల పేరుతో హడావుడి చేసే అధికారులు, ఈ అక్రమ విక్రయాల కేంద్రాల వద్దకు వచ్చేసరికి మాత్రం కళ్లు మూసుకోవడం వెనుక అసలు అంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ఈ దందా జరుగుతున్నా అధికారులకు కనిపించకపోవడం అనుమానాలకు తావిస్తోంది.ఒకవైపు అక్రమ దందాలను అరికట్టాల్సిన బాధ్యత ఉన్న అధికారులు, మరోవైపు అదే దందా యథేచ్ఛగా కొనసాగుతున్న సమయంలో ప్రశంసా పత్రాలు, అవార్డులు అందుకోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. "మామూళ్ల మత్తులో అక్రమార్కులకు కొమ్ముకాస్తూ, వేదికలపై ఉత్తమ సేవల అవార్డులు అందుకోవడం ఏమిటి?" అంటూ నిలదీస్తున్నారు.నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న మద్యం షాపుల నిర్వాహకులపై, వారికి కొమ్ముకాస్తున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై తక్షణమే ఉన్నతాధికారులు విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని గద్వాల పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రధానమంత్రి సహాయ నిధిని ప్రక్కదారి పట్టించడానికే పిఎం కేర్స్‌ఫండ్?

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29 (ప్రభాత ఉదయం)**

కరోనా మహమ్మారి దేశాన్ని కుదిపేసిన సమయంలో ప్రజల ఆపదలో అండగా నిలవాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన పిఎం కేర్స్ ఫండ్ ఇప్పుడు మరోసారి చర్చనీయాం శంగా మారింది. ఈ నిధికి దేశ ప్రజలు, ఉద్యోగులు, సంస్థలు పెద్దఎత్తున విరాళాలు అందించారు. ఆపదలో ఉన్న ప్రజలకు, ముఖ్యంగా కరోనా కారణంగా నష్టపోయిన కుటుంబాలకు ఈ సొమ్ము ఉపయోగపడు తుందనే నమ్మకంతో ప్రజలు తమ వంతు సహకారం అందించారు. అయితే తాజాగా వెల్లడైన ఖాతాల వివరాలు నిధి వినియోగంపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. పిఎం కేర్స్ ఫండ్‌ను 2020 మార్చి 27న ఏర్పాటు చేశారు. కరోనా వంటి విపత్తులను ఎదుర్కొనేందుకు అత్యవసర నిధిగా దీనిని ప్రభుత్వం ప్రచారం చేసింది. అయితే దేశంలో ఇప్పటికే ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి ఉన్నప్పటికీ ప్రత్యేకంగా మరో నిధి ఎందుకు ఏర్పాటు చేయాల్సి వచ్చిందనే ప్రశ్న అప్పట్లోనే వచ్చింది. అయినప్పటికీ కరోనా తీవ్రతను దృష్టిలో ఉ ంచుకుని ప్రజలు విరాళాల విషయంలో వెనుకాడలేదు.ఇప్పుడు బయటకు వచ్చిన 2023-24, 2024-25 సంవత్సరాల ఖాతాల ప్రకారం పిఎం కేర్స్ ఫండ్‌లో రూ.8,452 కోట్లు ఉన్నట్లు తెలుస్తోంది.ఇంత భారీ మొత్తం అందుబాటులో ఉన్నప్పటికీ, 2024-25లో కరోనా కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల కోసం కేవలం రూ.87.85 లక్షలు మాత్రమే ఖర్చు చేసినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇది సహజంగానే తీవ్ర ఆందోళన కలిగించే విషయం. కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని ప్రకటించింది. వారికి విద్య, వైద్యం, వసతి, భోజనం వంటి సదుపా యాలతో పాటు 18 సంవత్సరాలు నిండిన తర్వాత రూ.10 లక్షలు అందిస్తామని హామీ ఇచ్చింది. అలాగే ఒక్కో విద్యార్థికి ప్రతి సంవత్సరం రూ.20 వేలు ఆర్థికలిప్రధానమంత్రి సహాయ నిధిని ప్రక్కదారి పట్టించడానికే పిఎం కేర్స్‌ఫండ్?లి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29 (ప్రభాత ఉదయం) కరోనా మహమ్మారి దేశాన్ని కుదిపేసిన సమయంలో ప్రజల ఆపదలో అండగా నిలవాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన పిఎం కేర్స్ ఫండ్ ఇప్పుడు మరోసారి చర్చనీయాం శంగా మారింది. ఈ నిధికి దేశ ప్రజలు, ఉద్యోగులు, సంస్థలు పెద్దఎత్తున విరాళాలు అందించారు. ఆపదలో ఉన్న ప్రజలకు, ముఖ్యంగా కరోనా కారణంగా నష్టపోయిన కుటుంబాలకు ఈ సొమ్ము ఉపయోగపడు తుందనే నమ్మకంతో ప్రజలు తమ వంతు సహకారం అందించారు. అయితే తాజాగా వెల్లడైన ఖాతాల వివరాలు నిధి వినియోగంపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. పిఎం కేర్స్ ఫండ్‌ను 2020 మార్చి 27న ఏర్పాటు చేశారు. కరోనా వంటి




విపత్తులను ఎదుర్కొనేందుకు అత్యవసర నిధిగా దీనిని ప్రభుత్వం ప్రచారం చేసింది. అయితే దేశంలో ఇప్పటికే ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి ఉన్నప్పటికీ ప్రత్యేకంగా మరో నిధి ఎందుకు ఏర్పాటు చేయాల్సి వచ్చిందనే ప్రశ్న అప్పట్లోనే వచ్చింది. అయినప్పటికీ కరోనా తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలు విరాళాల విషయంలో వెనుకాడలేదు.ఇప్పుడు బయటకు వచ్చిన 2023-24, 2024-25 సంవత్సరాల ఖాతాల ప్రకారం పిఎం కేర్స్ ఫండ్‌లో రూ.8,452 కోట్లు ఉన్నట్లు తెలుస్తోంది.ఇంత భారీ మొత్తం అందుబాటులో ఉన్నప్పటికీ, 2024-25లో కరోనా కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల కోసం కేవలం రూ.87.85 లక్షలు మాత్రమే ఖర్చు చేసినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇది సహజంగానే తీవ్ర ఆందోళన కలిగించే విషయం. కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని ప్రకటించింది. వారికి విద్య, వైద్యం, వసతి, భోజనం వంటి సదుపా యాలతో పాటు 18 సంవత్సరాలు నిండిన తర్వాత రూ.10 లక్షలు అందిస్తామని హామీ ఇచ్చింది. అలాగే ఒక్కో విద్యార్థికి ప్రతి సంవత్సరం రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించాల్సి ఉంది. 2024-25లో 3,383 మంది పిల్లలకు ఈ సహాయం అందాల్సి ఉ ండగా, లెక్కల్లో కనిపిస్తున్న రూ.87.85 లక్షల ఖర్చు ఆ హామీకి సరిపోతుందా అన్న ప్రశ్న తలెత్తుతోంది. ఒక్కో విద్యార్థికి రూ.20 వేల చొప్పున చెల్లించాలంటే సుమారు రూ.6.76 కోట్లు అవసరం. మరి మిగిలిన మొత్తం ఎక్కడికి వెళ్లింది? అర్హులైన పిల్లలందరికీ సహాయం అందిందా? ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి.ఇక్కడ మరో ముఖ్యమైన అంశం దరఖాస్తుల సంఖ్య. 9 వేల మందికి పైగా పిల్లలు పిఎం కేర్స్ సహాయం కోసం దరఖాస్తు చేసుకోగా, కేవలం 4,543 దరఖాస్తులను అంగీకరించినట్లు సమాచారం. అర్హత ఉన్న పిల్లలెవరూ సహాయం నుంచి దూరం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. మహమ్మారి సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారుల భవిష్యత్తు ఒక పరిపాలనా గణాంకంగా కాకుండా మానవీయ సమస్యగా చూడాలి. పిఎం కేర్స్ నిధుల ఖర్చు ఏడాదికేడాది తగ్గడం కూడా గమనించదగ్గ విషయం. 2022- 23లో రూ.346 కోట్లు, 2023-24లో రూ.15 కోట్లు, 2024-25లో రూ.87.85 లక్షలు మాత్రమే ఖర్చయి నట్లు వివరాలు చెబుతున్నాయి. మరోవైపు 2023-24 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రూ.6,641 కోట్లు ఫిక్స్‌డ్ డిపాజిట్లలో ఉన్నట్లు లెక్కలు వెల్లడిస్తున్నాయి. ప్రజల విరాళాలతో ఏర్పాటైన అత్యవసర నిధిలో ఇంత భారీ మొత్తాన్ని నిల్వ ఉంచడం, అదే సమయంలో బాధితులకు పరిమిత స్థాయిలోనే సహాయం అందడం సమాధానం కోరే అంశమే.దేశంలో వరదలు, తుపాన్లు, భూకంపాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయి. కేరళ, కర్నాటక, అసోం వంటి రాష్ట్రాల్లో ప్రజలు ప్రకృతి బీభత్సానికి గురై ఆస్తులు, ఉపాధి కోల్పోయారు. ఇలాంటి సందర్భాల్లో పిఎం కేర్స్ నిధి నుంచి ఎంత సహాయం అందింది? ఎంత మొత్తం బాధితుల పునరావాసానికి ఉపయో గించారు? అనే వివరాలు ప్రజలకు తెలియాలి. ప్రధానమంత్రి ఎక్స్-అఫిషియో ఛైర్‌పర్సన్‌గా, కేంద్ర మంత్రులు ట్రస్టీలుగా ఉన్న ఈ వ్యవస్థ ప్రజల నుంచి విరాళాలు స్వీకరిస్తున్న ప్పుడు జవాబుదారీతనం తప్పనిసరి. ప్రజల డబ్బుతో నడిచే వ్యవస్థ ప్రజలకు లెక్కలు చెప్పకపోవడం ప్రజా స్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. పిఎం కేర్స్ ప్రభుత్వ సంస్థ కాదని, సమాచార హక్కు చట్టం పరిధిలోకి రాదని ప్రభుత్వం చెబుతోంది. కానీ ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు నిధి నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో దాని ఆదాయ, వ్యయ వివరాలను ప్రజలకు పూర్తిగా వెల్లడించాల్సిన అవసరం ఉంది. నిధికి ఎంత మొత్తం విరాళంగా వచ్చింది, ఎవరి నుంచి వచ్చింది, ఎంత వడ్డీ వచ్చింది, ఎంత ఖర్చు చేశారు, ఎవరికి అందించారు, ప్రస్తుతం ఎంత మొత్తం ఉంది వంటి పూర్తి వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి.ముఖ్యంగా పెద్ద మొత్తాల్లో విరాళాలు అందించిన సంస్థల వివరాలు, నిధుల వినియోగంపై కూడా పారదర్శకత అవసరం. ప్రజల నుంచి సేకరించిన ప్రతి రూపాయి ప్రజల అవసరాలకు ఉపయోగపడాలి. ప్రకృతి వైపరీ త్యాల్లో బాధితులకు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు, పేదలకు, విద్యార్థులకు ఈ నిధి అండగా నిలవాలి. భారీ మొత్తాలను నిల్వ ఉ ంచడం కంటే అత్యవసర సమయంలో ప్రజలకు అందించడం ద్వారా మాత్రమే నిధి ఏర్పాటు చేసిన లక్ష్యం నెరవేరుతుంది. లేదంటే ఇది ఎవరి 'కేర్'కోసమని కేంద్రాన్ని దేశం ప్రశ్నించాల్సి వస్తుంది. సహాయం అందించాల్సి ఉంది. 2024-25లో 3,383 మంది పిల్లలకు ఈ సహాయం అందాల్సి ఉండగా, లెక్కల్లో కనిపిస్తున్న రూ.87.85 లక్షల ఖర్చు ఆ హామీకి సరిపోతుందా అన్న ప్రశ్న తలెత్తుతోంది. ఒక్కో విద్యార్థికి రూ.20 వేల చొప్పున చెల్లించాలంటే సుమారు రూ.6.76 కోట్లు అవసరం. మరి మిగిలిన మొత్తం ఎక్కడికి వెళ్లింది? అర్హులైన పిల్లలందరికీ సహాయం అందిందా? ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి.ఇక్కడ మరో ముఖ్యమైన అంశం దరఖాస్తుల సంఖ్య. 9 వేల మందికి పైగా పిల్లలు పిఎం కేర్స్ సహాయం కోసం దరఖాస్తు చేసుకోగా, కేవలం 4,543 దరఖాస్తులను అంగీకరించినట్లు సమాచారం. అర్హత ఉన్న పిల్లలెవరూ సహాయం నుంచి దూరం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. మహమ్మారి సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారుల భవిష్యత్తు ఒక పరిపాలనా గణాంకంగా కాకుండా మానవీయ సమస్యగా చూడాలి. పిఎం కేర్స్ నిధుల ఖర్చు ఏడాదికేడాది తగ్గడం కూడా గమనించదగ్గ విషయం. 2022- 23లో రూ.346 కోట్లు, 2023-24లో రూ.15 కోట్లు, 2024-25లో రూ.87.85 లక్షలు మాత్రమే ఖర్చయి నట్లు వివరాలు చెబుతున్నాయి. మరోవైపు 2023-24 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రూ.6,641 కోట్లు ఫిక్స్‌డ్ డిపాజిట్లలో ఉన్నట్లు లెక్కలు వెల్లడిస్తున్నాయి. ప్రజల విరాళాలతో ఏర్పాటైన అత్యవసర నిధిలో ఇంత భారీ మొత్తాన్ని నిల్వ ఉంచడం, అదే సమయంలో బాధితులకు పరిమిత స్థాయిలోనే సహాయం అందడం సమాధానం కోరే అంశమే.దేశంలో వరదలు, తుపాన్లు, భూకంపాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయి. కేరళ, కర్నాటక, అసోం వంటి రాష్ట్రాల్లో ప్రజలు ప్రకృతి బీభత్సానికి గురై ఆస్తులు, ఉపాధి కోల్పోయారు. ఇలాంటి సందర్భాల్లో పిఎం కేర్స్ నిధి నుంచి ఎంత సహాయం అందింది? ఎంత మొత్తం బాధితుల పునరావాసానికి ఉపయో గించారు? అనే వివరాలు ప్రజలకు తెలియాలి. ప్రధానమంత్రి ఎక్స్-అఫిషియో ఛైర్‌పర్సన్‌గా, కేంద్ర మంత్రులు ట్రస్టీలుగా ఉన్న ఈ వ్యవస్థ ప్రజల నుంచి విరాళాలు స్వీకరిస్తున్న ప్పుడు జవాబుదారీతనం తప్పనిసరి. ప్రజల డబ్బుతో నడిచే వ్యవస్థ ప్రజలకు లెక్కలు చెప్పకపోవడం ప్రజా స్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. పిఎం కేర్స్ ప్రభుత్వ సంస్థ కాదని, సమాచార హక్కు చట్టం పరిధిలోకి రాదని ప్రభుత్వం చెబుతోంది. కానీ ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు నిధి నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో దాని ఆదాయ, వ్యయ వివరాలను ప్రజలకు పూర్తిగా వెల్లడించాల్సిన అవసరం ఉంది. నిధికి ఎంత మొత్తం విరాళంగా వచ్చింది, ఎవరి నుంచి వచ్చింది, ఎంత వడ్డీ వచ్చింది, ఎంత ఖర్చు చేశారు, ఎవరికి అందించారు, ప్రస్తుతం ఎంత మొత్తం ఉంది వంటి పూర్తి వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి.ముఖ్యంగా పెద్ద మొత్తాల్లో విరాళాలు అందించిన సంస్థల వివరాలు, నిధుల వినియోగంపై కూడా పారదర్శకత అవసరం. ప్రజల నుంచి సేకరించిన ప్రతి రూపాయి ప్రజల అవసరాలకు ఉపయోగపడాలి. ప్రకృతి వైపరీ త్యాల్లో బాధితులకు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు, పేదలకు, విద్యార్థులకు ఈ నిధి అండగా నిలవాలి. భారీ మొత్తాలను నిల్వ ఉ ంచడం కంటే అత్యవసర సమయంలో ప్రజలకు అందించడం ద్వారా మాత్రమే నిధి ఏర్పాటు చేసిన లక్ష్యం నెరవేరుతుంది. లేదంటే ఇది ఎవరి 'కేర్'కోసమని కేంద్రాన్ని దేశం ప్రశ్నించాల్సి వస్తుంది.

# సైక్లింగ్ క్రీడతో శారీరక ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ - డాక్టర్ ఊట్కూరి నరేందర్‌రెడ్డి





**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29 (ప్రభాత ఉదయం)**

ఆధునిక కాలంలో సైక్లింగ్‌క్రీడకు ఆదరణ పెరుగుతోందని, ఈ క్రీడ వల్ల వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు పర్యావరణ సమతుల్యతకు దోహదపడుతుందని కరీంనగర్ జిల్లా సైక్లింగ్‌అసోసియేషన్ హానరరీ ఛైర్మన్‌డాక్టర్ ఊట్కూరి నరేందర్‌రెడ్డి అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా సైక్లింగ్ అసోసియేషన్, శాతవాహన లయన్స్ క్లబ్, లీడ్‌ఇండియా నేషనల్ క్లబ్ సంయుక్త నిర్వహణలో చేపట్టిన "రన్‌అండ్ రైడ్" కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాభిమానులు, క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరు కనీసం 45 నిమిషాల పాటు శారీరక వ్యాయామం చేస్తూ తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. అన్ని వయస్సుల వారు సైక్లింగ్ చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సైక్లింగ్‌ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్‌కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పట్టణంలో సైక్లింగ్ క్రీడ పట్ల అవగాహన పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా యువత సైకిల్ తొక్కడం తమ దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. అతి త్వరలో జిల్లా సైక్లింగ్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో సైక్లింగ్ పోటీలు నిర్వహించి జిల్లా జట్టును ఎంపిక చేస్తామని, ఎంపికైన అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నెగ్గి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సైకిల్ ర్యాలీ కార్యక్రమం కోర్టు వద్ద ప్రారంభమై ఆర్ అండ్ బి చౌరస్తా, తెలంగాణ చౌక్, మంకమ్మ తోట, రాంనగర్, టెలీ-ఫోన్‌క్వార్టర్స్‌మీదుగా డ్యామ్‌కట్టపై చేరి గేట్ల వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో శాతవాహన లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు లయన్‌మిట్టపెల్లి మహేందర్, లయన్‌నార్ల వేణుగోపాల్, లయన్‌మేకల అరవింద్ బాబు, లయన్‌డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్, సైక్లిస్ట్ అఖిల్, లేక్‌వాకర్స్ అసోసియేషన్ సభ్యులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సఫలం అయ్యారు.

# ఆచరణకు నోచుకోని ప్రతిపాదనలు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29 (ప్రభాత ఉదయం)**

భవిష్యత్తు అవసరాలు, నగర, పట్టణాల ప్రగతికి దిశానిర్దేశంగా నిలిచే మాస్టర్‌ప్లాన్ (బృహత్తర ప్రణాళిక) అమలు విషయంలో జిల్లాలో నిరీక్షణ తప్పడం లేదు. సిద్ధం చేసిన ప్రతిపాదనలు ఆమోదం దశలో ఉండడంతో సర్కారు నిర్ణయం కోసం నిరీక్షించాల్సి వస్తోంది. నానాటికి విస్తరిస్తున్న కరీంనగర్ కార్పొరేషన్‌తోపాటు హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండి మున్సిపాలిటీల రూపురేఖలు మరింతగా మారడానికి ఇది అనివార్యం. పెరుగుతున్న జనాభా, విస్తరిస్తున్న కాలనీల దృష్ట్యా బల్దియాల స్వరూపాలు మారాల్సిన అవసరముంది. ఐదారేళ్లుగా దీని అమలు విషయంలో 'ఒకడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కు' అనే విధంగా యంత్రాంగం వ్యవహరిస్తోంది. రాష్ట్ర పురపాలిక, పట్టణాభివృద్ధి ఆదేశాలతో స్పష్టమైన విధివిధానాల కల్పనకు గతంలోనే నడుం బిగించినప్పటికీ ఆమోదముద్రపడే విషయంలో విపరీతమైన ఆలస్యమవుతోంది.సుడా (శాతవాహన అర్బన్ డెవెలప్‌మెంట్ అథారిటీ) ఆధ్వర్యంలో కరీంనగర్ కార్పొరేషన్‌తోపాటు 62 గ్రామాలకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను 2041 నాటి అవసరాలకు తగినట్లుగా సిద్ధం చేసి ప్రభుత్వ ఆమోదం కోసం గతేడాది పంపించారు. అన్నివర్గాల ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రజాప్రతినిధులు, అధికారులు సమగ్రమైన విధివిధానాలను ప్రణాళికలో పొందుపర్చారు. సుడాకు ఆదాయం రావడంతోపాటు భవిష్యత్తులో రోడ్ల విస్తరణ, మౌలిక వసతుల కల్పన పరంగా ప్రజలకు మేలైన నిర్ణయాల్ని



ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. 622 చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉన్న సుడా పరిధిలో 90 రోజుల గడువు ఇచ్చి ప్రజలనుంచి అభ్యంతరాలు స్వీకరించారు. సుడా చుట్టూ రింగ్‌రోడ్డు ఏర్పాటు సహా నగరంలోని ప్రధాన రోడ్లకు ఇరువైపులా కమర్షియల్ ఏరియాను ప్రతిపాదించారు. సుడా పరిధిలో కొన్ని చోట్ల ఇండస్ట్రియల్ సెక్టార్, అర్బనైజేషన్ జోన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం కరీంనగర్‌లో 1998 నాటి ప్రణాళిక అమలవుతోంది. 1976లో తయారు చేసిన మాస్టర్ ప్లాన్‌నే 1998లో సవరించారు. 40 ఏళ్లు గడిచినా అదే ప్లాన్ ఇంకా అమలువుతుంది. దీనికి అనుగుణంగానే నగరంలో అభివృద్ధి ప్రక్రియ కొనసాగుతోంది. తాజాగా 2041 అవసరాలను దృష్టిలో పెట్టుకుని కొత్త బృహత్తర ప్రణాళికకు ఆమోదం పొందితే అందుకనుగుణంగా నగరానికి, సుడా పరిధికి మహర్దశ రానుంది. భవన అనుమతులు, లేఅవుట్లు, రోడ్ల విస్తరణ, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ, పార్కుల ఏర్పాటు సహా సమగ్రమైన అభివృద్ధి ఫలాలతో నగర రూపురేఖలు మారుతాయి.హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండి మున్సిపాలిటీల్లోనూ దశాబ్దాల కిందటి మాస్టర్ ప్లాన్ అమలవుతోంది. పట్టణాల్లో గతంతో పోలిస్తే జనాభా గణనీయంగా పెరిగింది. చొప్పదండి బల్దియాలో ప్రస్తుతం ఓ ఏజెన్సీ పర్యవేక్షణలో ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. హుజూరాబాద్, జమ్మికుంటలో ఇలాంటి ప్రక్రియ ఇంకా మొదలవలేదు. ఇక్కడ మాస్టర్ ప్లాన్ విషయంలో ఇంకా స్పష్టమైన నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారు. పలుమార్లు ప్రతిపాదనల్ని సిద్ధం చేస్తామనే మాటలు ఆచరణకు నోచుకోలేదు. గత ప్రభుత్వ హయంలో ఒకేసారి ఈ మూడు బల్దియాలకు సంబంధించి ఓ ఏజెన్సీకి బాధ్యతల్ని అప్పగిస్తున్నారనే ప్రచారం జరిగింది. కాని తర్వాత ఆ ముచ్చటే ఈ మున్సిపాలిటీల్లో వినిపించడం లేదు. రాబోయే అవసరాలకు తగిన విధంగా ఇక్కడ కూడా నివాస ప్రాంతాలు, కమర్షియల్ జోన్లు, సెమీ కమర్షియల్, కొత్త రోడ్ల ప్రతిపాదనలు, భవిష్యత్తు పట్టణ విస్తరణకు తగినట్లు కారిడార్ల ఏర్పాటుకు చొరవ చూపించాలి. ఇలా చేస్తేనే నగరంలో ఇప్పుడున్న మౌలిక వసతుల ఇక్కట్లు క్రమంగా దూరమయ్యే వీలుంది. మాస్టర్‌ప్లాన్ నిర్ణయం వల్ల కొన్ని ఇబ్బందులు కూడా ఎదురవుతాయని ప్రజలు అంటున్నారు. ఆర్థిక భారం పడుతుందని కొందరు భావిస్తున్నారు. ఇంకొంతమంది అభివృద్ధికి ఇదో మంచి అవకాశమని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. భిన్నమైన అభిప్రాయాలున్నప్పటికీ భవిష్యత్తులో ప్రజల నివాసం, రవాణా, మౌలిక వసతులక కల్పన దిశగా మాత్రం ఈ బృహత్తర ప్రణాళిక అమలవ్వాల్సిందేననే మాట మెజారిటీ ప్రజల నుంచి వినిపిస్తోంది.

# అధికార పార్టీ నేతల అండదండలతో జేబులు నింపుకుంటు మట్టి మాఫియా

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29 (ప్రభాత ఉదయం)**



: పెద్దపల్లి జిల్లాలో అక్రమంగా మట్టి తవ్వకాలు జోరుగా జరుగుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఎలాంటి అనుమతులు లేకుండానే మట్టి మాఫియా తవ్వకాలు చేపడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టి జేబులు నింపుకుంటు న్నారనే ఆరోపణలున్నాయి. కొన్ని గుట్టల నుంచి రాత్రింబవళ్లు అక్రమ రవాణా చేపడుతుండగా, మరికొన్ని గుట్టల నుంచి పట్టపగలే రవాణా చేస్తున్నారు. ఇంతా జరుగుతున్నా అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మట్టి మాఫియాకు అధికార పార్టీ నేతల అండదండలు కూడా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గుట్టల నుంచి ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు చేపట్టడం వల్ల పర్యావరణం సమతుల్యం దెబ్బతింటున్నది.పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో వాటికోసం కావలసిన మట్టిని సమీపంలో ఉండే గుట్టల నుంచి పెద్దఎత్తున తరలిస్తున్నారు. కొందరు గనులు భూగర్భ శాఖ నుంచి నామమాత్రంగా అనుమతులు తీసుకుంటున్నప్పటికీ, అనుమతుల గురించి పెద్ద ఎత్తున మట్టి రవాణా చేస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. పెద్దపల్లి నియోజకవర్గంలోనీ పెద్దపల్లి మండలం రాఘ వపూర్, పాలితం, బొంపెల్లి, తుర్కలమద్దికుంట, కాల్వశ్రీరాంపూర్‌మండలం లోని పాండవులగుట్ట, రాయపేటగుట్ట, పెగడపల్లిగుట్ట, గంగారం గ్రామాల్లోని కోతిగట్టు, వెన్నంపల్లి, సుల్తానాబాద్‌మండలం కాట్నపల్లి, జూలపల్లి మండలం కాచాపూర్, చీమలపేట, తేలుకుంట, కుమ్మరికుంట, వడుకాపూర్‌శివారులో గల ప్రభుత్వ భూముల నుంచి పెద్ద ఎత్తున మట్టి తరలిస్తున్నారు. ఎలిగేడు మండలంలోని ర్యాకల్‌దేవ్‌పల్లి, సుల్తాన్‌పూర్‌వివిధ గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండానే గుట్టల నుంచి మట్టిని తవ్వి రోడ్ల కోసం తరలిస్తున్నారు. సుల్తానాబాద్, పెద్దపల్లిలో నిర్మిస్తున్న మినీ ట్యాంక్‌బండ్‌ల కోసం మట్టిని సమీపంలోని గుట్టల నుంచి కాంట్రాక్టర్లు తీసుకువస్తున్నారు. ఇందులో కొంతమేరకు మాత్రమే అనుమతులు తీసుకొని అంతకుమించి మట్టిని తీసుకువచ్చి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. అలాగే రియల్‌ఎస్టేట్‌వెంచర్లకు సైతం మట్టి తరలిస్తున్నారు. మంథని, రామగుండం నియోజకవర్గాల్లో జరుగుతున్న రోడ్ల నిర్మాణాలకు, నేషనల్‌హైవే పనులకు సైతం మట్టిని తరలిస్తున్నారనే ఆరోపణలున్నాయి. మంథని, ముత్తారం, పలు మండలాల్లోని గ్రామాల గుట్టలు నుంచి నామమాత్రంగా అనుమతులు తీసుకొని పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తున్నారు. ధర్మారం మండలంలోని పలు గ్రామాల్లో కూడా అక్రమ మట్టి రవాణా సాగుతున్నట్లు సమాచారం.పాలకుర్తి మండలం కన్నాల బోడగుట్ట నుంచి రోజు రాత్రి పెద్ద ఎత్తున అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. 50 నుంచి 60 లారీల మట్టిని తరలిస్తుం డగా, వేసవిలో 100కు పైగా లారీల్లో మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ఈ గుట్ట నుంచి మట్టి, బండ తవ్వకుండా గనులు భూగర్భ శాఖ అధికారులు బోర్డ్‌ఏర్పాటు చేసినప్పటికీ మట్టిని అక్రమంగా తవ్వుతున్నారు. ఒక్కో లారీలో 20 నుంచి 25 టన్నుల వరకు తరలిస్తున్నారు. ఒక్కో టన్నుకు ప్రభుత్వానికి 53 రూపాయలు చెల్లించకుండానే మట్టిని తరలిస్తున్నారు. ప్రభుత్వ పనులు చేసే కాంట్రాక్టర్లకు, రియల్‌ఎస్టేట్‌వెంచర్లకు, ఇల్లు నిర్మించుకునే 150-350 రూపాయలుకు వారికి మట్టిని విక్రయిస్తున్నారు.రోజుకు వెయ్యి నుంచి 1500 టన్నుల మట్టిని అక్రమంగా తరలిపోతోంది. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది.జిల్లాలోని పలు ప్రాంతాల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నా అధికారుల పర్యవేక్షణ కరువైంది. గనులు భూగర్భ శాఖ అధికారులు, రెవె న్యూ, పోలీసు అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. రెండు నెలలుగా గనులు భూగర్భ శాఖ అసిస్టెంట్‌డైరెక్టర్‌పోస్ట్‌ఖాళీగా ఉంది. జగిత్యాల అసిస్టెంట్‌డైరెక్టర్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించినప్పటికీ ఆయన సక్రమంగా జిల్లాకు రావడం లేదని విమర్శలున్నాయి. కార్యాలయంలో కూడా ఏజీ పోస్ట్‌కూడా ఖాళీగా ఉంది. ఒక ఆర్ఐ, ఒక సర్వేయర్, సీనియర్, జూనియర్‌అసిస్టెంట్లు, ఇద్దరు ఔట్‌సోర్సింగ్‌సిబ్బంది మినహా మరెవ్వరూ లేరు. ప్రభుత్వానికి ఆదాయం సమకూరే శాఖలో పోస్టులు ఖాళీ ఉండడం అక్రమార్కులకు వరంగా మారింది. క్షేత్రస్థాయిలో పర్యవేక్షించే వాళ్ళు కరువయ్యారు. కలెక్టర్‌స్పందించి రెవెన్యూ, పోలీస్‌శాఖాధికారులతో మట్టి మాఫియాపై కొరడా ఝులిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అంటున్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రావణ శనివారం పూజలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు29 (ప్రభాత ఉదయం)**





అమరచింత మండలంలోని నందిమల్ల ఎక్స్ రోడ్డు గ్రామంలో శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణ మాసం మూడవ శనివారం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి, పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.అంతకుముందు గ్రామస్తులు, భక్తులు ఆధ్యాత్మిక చింతనతో భజనలు చేసుకుంటూ కృష్ణానదికి పాదయాత్రగా వెళ్లారు. అక్కడ నదీ తీరంలో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కృష్ణా నదీ జలాలను రాగి బిందెలలో నింపుకొని ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. నదీ జలాలతో శ్రీఆంజనేయ స్వామివారికి భక్తులు, అర్చకులు ఘనంగా అభిషేకాలు జరిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు

## భక్తులతో కిటకిటలాడిన పెద్ద చింతరేవుల ఆంజనేయస్వామి దేవాలయం....

**ఉడిపి పాలిమర్ పీఠాధిపతులచే రాఘవేంద్ర స్వామి ఆరాధన ....**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29(ప్రభాత ఉదయం)**



శ్రావణమాసం శ్రావణ శనివారం పురస్కరించుకొని జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని పెద్ద చింతరేవుల ఆంజనేయ స్వామి దేవాలయంలో భక్తులతో కిటకిటలాడినది. ఆంజనేయ స్వామి వారికి బ్రహ్మ ముహూర్తంలో మధు అభిషేకం, పంచామృతం,సుగంధ ద్రవ్యాలతో అభిషేక పూజలు, పుష్పార్చన,ఆకు పూజలు, తులసి పత్రాలతో నైవేద్య విశేష పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్యా చక్రవర్తి కేశవాచార్యులు తెలిపారు. మంత్రాలయ గురుమఠం శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ఉడిపి పాలిమార్ పీఠాధిపతులు శ్రీ 1008 శ్రీ విద్యాదీశతీర్థ శ్రీపాదుల వారు, శ్రీ 1008 శ్రీ విద్యా రాజేశ్వర తీర్థ శ్రీపాదుల వారు ఉడిపి వేద పండిత అర్చక బృందంచే శాస్త్రోక్తంగా గురు రాఘవేంద్ర స్వామి ఆరాధన అభిషేక పూజలు వైభవంగా నిర్వహించారు. నిత్య హోమాల్లో భాగంగా భక్తులచే పవమాన హోమం, నవగ్రహ హోమం వేదయుక్తంగా నిర్వహించారు.శ్రీ ఆంజనేయ స్వామి వారికి కర్ణాటకలోని రైచూర్, ఆంధ్ర, రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోనీ వివిధ ప్రాంతాల నుండి భక్తులు దాసంగలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పణ ముడుపులు చెల్లించారు. పీఠాధిపతులు భాగవతం, రామాయణ ప్రవచనాలు చేశారు. ఆలయ ఆవరణలో అర్చకులచే భక్తుల వాహనాలకు వాహన ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద చింతరేవుల ఆంజనేయ అన్న ప్రసాద ట్రస్ట్ వారిచే భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అర్చకులు ఆద్య వామనాచారి, ఆధ్యా కిష్టాచారి, ఆద్య మద్వాచారి, దేవాలయ కార్యనిర్వహణాధికారి రాజేశ్వర శర్మ,ఆలయ సిబ్బంది,వివిధ ప్రాంతాల నుండి భక్తులు, మహిళలు,చిన్నారులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు29(ప్రభాత ఉదయం)**



మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బండి విష్ణు సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత హాకీకి ప్రపంచస్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో మేజర్ ధ్యాన్‌చంద్ చేసిన కృషి, ఆయన ప్రతిభ, అంకితభావం చిరస్మరణీయమని అన్నారు. ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు, యువత క్రీడలపై ఆసక్తి పెంచుకుని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఈటి నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .

## ఏ.ఎస్సై కన్నయ్యకు పోలీసు అధికారిక లాంఛనాలతో ఘన అంతిమ వీడ్కోలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు29(ప్రభాత ఉదయం)**



జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ ఇటీవల దైవ దర్శనానికి తిరుపతి వెళ్లి మెట్ల మార్గంలో కొండ ఎక్కుతూ హార్ట్ ఎటాక్ తో మృతి చెందిన ఏ.ఎస్సై కన్నయ్య(57) అంత్యక్రియలు శనివారం జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పోలీసు అధికారిక లాంఛనాలతో ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీసు శాఖ తరపున పోలీసు అధికారులు, సిబ్బంది కన్నయ్య పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం పోలీసు గౌరవ వందనంతో పాటు అధికారిక లాంఛనాలు నిర్వహించిన ఏ.ఎస్సై కన్నయ్య కి అంతిమ వీడ్కోలు పలికారు.సుదీర్ఘకాలం పోలీసు శాఖకు అంకితభావంతో సేవలందించిన కన్నయ్య సేవలను ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులు, సహచర సిబ్బంది స్మరించుకున్నారు. ఆయన మృతి జిల్లా పోలీసు శాఖకు తీరని లోటని పేర్కొంటూ, కన్నయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## వావిలాల పిహెచ్సిని తనిఖీ చేసిన వొడితల ప్రణవ్

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29 (ప్రభాత ఉదయం)**




జమ్మికుంట మండల పరిధిలోని వావిలాల పిహెచ్సి ని ప్రనవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆసుపత్రి చుట్టూ తిరుగుతూ పేదలకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు.ఆసుపత్రి నిర్వహణపై సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు వెళ్తున్నామని,పేదలకు అందించే వైద్యం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దీనిపై జిల్లా కలెక్టర్,సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వావిలాల సర్పంచ్ అర్జున్,మండల అధ్యక్షుడు పరశురామారావు,పొనగంటి మల్లయ్య, సారంగ పాణి,సజ్జు జమ్మికుంట,వావిలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వేయి రోజుల వైఫల్య పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

**వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో కార్యాచరణకు శ్రీకారం**

**మల్కాజిగిరి, ఆగస్టు 29 (ప్రభాత ఉదయం)**



బిఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు నేతృత్వంలో ఎమ్మెల్యేల సమావేశం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్య పాలనపై సమరభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో పార్టీ శ్రేణులు కార్యాచరణకు సిద్ధమవుతున్నారు..ఈ నేపథ్యంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్యనాయలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి మల్లారెడ్డి,ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు,కేపీ వివేకానంద గౌడ్, మర్రి రాజశేఖర్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి లతో పాటుగా ముఖ్యనాయకులు హాజరయ్యారు. జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, ప్రజలకు ఇచ్చిన హామీల అమలు పరిస్థితి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై సమావేశంలో నాయకులు విస్తృతంగా చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యం, అభివృద్ధి పనుల్లో జాప్యం, సంక్షేమ పథకాల అమలులో నెలకొన్న ఇబ్బందులు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల ముందుకు తీసుకెళ్లేలా సమరభేరి మోగించాలని ఈ సమావేశంలో నాయకులు నిర్ణయించారు.ప్రభుత్వ వైఫల్యాలను కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం చేయకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి.. వాటిపై ప్రభుత్వాన్ని నిలదీసేలా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముమ్మర కార్యక్రమాలను చేపట్టాలని ఈ సమావేశం నిర్ణయించింది.. ముఖ్యంగా మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 22ఏ సమస్య,అభివృద్ధి పనులు, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, చెరువులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ట్రాఫిక్ సమస్యలు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, సంక్షేమ పథకాలు తదితర స్థానిక సమస్యలపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించాలని జిల్లా నాయకులు నిర్ణయించారు.1000 రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఏం దక్కింది? ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారు? గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల్లో ఎన్ని కొనసాగిస్తున్నారు? అనే అంశాలను ప్రజల ముందుంచి, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సమరభేరికి సిద్ధం కావాలని జిల్లా సమావేశంలో నాయకులు నిర్ణయించారు.. బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్గదర్శంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,మాజీ మంత్రి హరీష్ రావు ల నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల తరపున ప్రశ్నిస్తుందని జిల్లా నాయకత్వం స్పష్టం చేసింది.

## ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణలో నిర్లక్ష్యం సహించేది లేదు:

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**మల్కాజ్‌గిరి జిల్లా ప్రతినిధి, ఆగస్టు29(ప్రభాత ఉదయం)**




మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ జిల్లా కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి , ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ల అధ్యక్షతన డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు.ఈ సమావేశానికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి , పోలీసు ఉన్నతాధికారులు, డీవీఎంసీ సభ్యులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఎస్సీ,ఎస్టీ కేసులకు సంబంధించిన బాధితులు, పిటిషన్‌దారులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరుగుతున్న అన్యాయాలు, వేధింపులను కఠినంగా అరికట్టాలని గతంలో జరిగిన పలు డీవీఎంసీ సమావేశాల్లో అధికారులకు స్పష్టంగా సూచించినట్లు తెలిపారు. ఎస్సీ,ఎస్టీ బాధితులు ఇచ్చే ఫిర్యాదులపై ఎలాంటి జాప్యం చేయకుండ వెంటనే కేసులు నమోదు చేసి, సమగ్ర దర్యాప్తు చేపట్టాలని పలుమార్లు కోరినప్పటికీ కొన్ని అంశాల్లో ఆశించిన స్థాయిలో చర్యలు జరగకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు.అదేవిధంగా, ఒకే వ్యక్తి పలుమార్లు తప్పుడు ఫిర్యాదులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న అంశాలను కూడా సీరియస్‌గా పరిగణించి సమగ్రంగా పరిశీలించాలని అధికారులను కోరారు.అల్వాల్‌కు చెందిన పద్మిని అజిత్ సాయి ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసును రీ-ఓపెన్ చేయాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ, దీనిపై తగిన చర్యలు తీసుకోకపోవడంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు.అలాగే, ఇటీవల లాల్‌గడి మలక్‌పేట్ మాజీ సర్పంచ్ చీదు శ్రీనివాస్ రెడ్డి ఇంటి ఆవరణలో దళిత నాయకుడు ఢిల్లీ పరమేష్ ఇచ్చిన ఎస్సీ,ఎస్టీ ఫిర్యాదుపై వెంటనే కేసు నమోదు చేసి సమగ్రంగా విచారణ చేపట్టాలని పోలీసు అధికారులను పలుమార్లు కోరినట్లు తెలిపారు. అయితే ఈ విషయంలో సరైన ఆధారాలు, సమాచారాన్ని అందించకపోవడంపై ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు.ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించడం అధికారుల బాధ్యత అని, బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇటువంటి నిర్లక్ష్యపూరిత చర్యలు రాజ్యాంగ విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. గతంలో జరిగిన డీవీఎంసీ సమావేశాల్లో నమోదు చేసిన మినిట్స్‌ను పూర్తిగా పరిగణనలోకి తీసుకుని, పెండింగ్‌లో ఉన్న అంశాలపై స్పష్టమైన పురోగతి సాధించాలని, పెండింగ్ కేసులను నిరంతరం సమీక్షిస్తూ బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, బాధితులకు న్యాయం జరిగే వరకు తన వంతు కృషి కొనసాగిస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ ప్రతినిధులు వినోద్, రాంబాబు నాయక్, జిల్లా అధికారులు శంకర్, పోలీసు ఉన్నతాధికారులు గోపాలకృష్ణ, శంకర్ రెడ్డి, యాదగిరి రెడ్డి, నరేష్ రెడ్డి, రవికుమార్ రెడ్డి, డీవీఎంసీ జిల్లా స్థాయి సభ్యులు బొట్ల వెంకటేశ్వర్లు, అశోక్, చరణ్‌గిరి, ధనరాజ్ నాయక్, బాబురావు, ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు, ఎస్సీ,ఎస్టీ కేసులకు సంబంధించిన బాధితులు, పిటిషన్‌దారులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎఫ్ ఎల్ ఎన్ లక్ష్యసాధనలో అందరం కలిసి పనిచేద్దాం

**జిల్లా సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29 (ప్రభాత ఉదయం)**

రాష్ట్రంలో ప్రస్తుతం మిషన్ ప్రాతిపదికన ఎఫ్ ఎల్ ఎన్ ప్రగతి కోసం పనిచేస్తుండడంతో అందులో జిల్లా అగ్రగామిగా రావడానికి కావలసిన తీరుగా సమిష్టిగా అందరం పనిచేద్దామని జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ మండల విద్యాధికారులు మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో పిలుపునిచ్చారు. రాష్ట్ర విద్యాశాఖ ఇటీవల బేస్ లైన్ టెస్ట్ ఫలితాల మీద ఇచ్చిన సమగ్ర రిపోర్టు మీద పూర్తిస్థాయి సమీక్ష జరిగింది. ఒక్కొక్క సబ్జెక్టులో ఒక్కొక్క సామర్థ్యంలో జిల్లా స్థాయిలో కాంపిటెంట్ మరియు నాన్ కాంపిటెంట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ప్రగతి మీద పరిశీలన జరిగి, దానికి తదనుగుణమైన విధంగా కార్యక్రమాలు నిర్వహించడంలో అధికారులు అందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. కాంపిటెంట్ స్కూళ్ళలో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో త్వరలో ఒక ఓరియెంటేషన్ నిర్వహించి వారికి దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. వెనకబడి ఉన్న సామర్థ్యాల మీద అనుగుణమైన కార్యాచరణ ప్రణాళిక చేయాలని తెలిపారు. అలాగే ఏకరూప దుస్తులు, జిల్లా పరీక్షల నిర్వహణ, అపార్ మరియు స్పర్శ్ అంశాల మీద పూర్తిస్థాయిలో పనిచేయాలని, ఏవైనా ఇబ్బందులు ఉంటే జిల్లా విద్యాశాఖ దృష్టికి తేవాలని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం పూర్తిస్థాయి లక్ష్యం ఎఫ్ ఎల్ ఎన్ సాధన అని గుర్తెరిగి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని, ప్రాథమిక స్థాయిలో నాణ్యమైన విద్య సాధించినప్పుడే విద్య ప్రగతిశీలంగా ఉంటుందని సూచించారు.ఈ కార్యక్రమంలో క్వాలిటీ కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఏ ఎమ్ ఓ శ్రీనివాస్, ప్లానింగ్ కో ఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్, డిసీఈబి సెక్రటరీ భగవంతయ్య , మండల విద్యాధికారులు మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, అకాడమిక్ ప్యానెల్ ఇన్స్పెక్షన్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు



## నగర సమస్యల పరిష్కారానికి అధికారుల, పాలకవర్గం సమన్వయం అవసరం: యాదగిరి సునీల్ రావు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29 (ప్రభాత ఉదయం)**

కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగర డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... నగరంలోని వివిధ డివిజన్లకు సంబంధించి కార్పొరేటర్లు సభ దృష్టికి తీసుకువచ్చిన ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని మేయర్ కొలగాని శ్రీనివాస్, నగరపాలక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌లను కోరారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడంతో పాటు, నగర పరిధిలోని సమస్యలన్నింటినీ త్వరితగతిన పరిష్కరించేందుకు పాలకవర్గం మరియు అధికారులు పరస్పర సమన్వయం తో కృషి చేయాలని సూచించారు.ముఖ్యంగా నగరంలో పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు ప్రతి డివిజన్‌లో అదనంగా ఇద్దరు లేబర్లను (పారిశుధ్య కార్మికులను) తాత్కాలిక పద్ధతిలో నియమించాలని తాను మేయర్ మరియు కమిషనర్ లను కోరగా, ఈ ప్రతిపాదనను టేబుల్ ఎజెండాగా ప్రవేశపెట్టగా పాలకవర్గ సభ్యులు దానిని ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించడం జరిగిందని తెలిపారు.ఈ సర్వసభ్య సమావేశంలో నగరపాలక సంస్థ కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29 (ప్రభాత ఉదయం)**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ కడారి రాజు నానమ్మ కడారి ఆగమ్మ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆప్తులను కోల్పోయిన సమయంలో ధైర్యంగా ఉండాలని, మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608